# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 21-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 339 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### మొట్టమొదటి ఖోఖో వరల్డ్ కప్...

ఖోఖో మొదటి ప్రపంచ కప్ టోర్నీలో భారత్ అదరగొట్టింది. ఖోఖో మహిళల ప్రపంచ కప్ లో భారత్ విజేతగా నిలవగా.. పురుషుల జట్టు కూడా అదే బాటలో పయనించి కప్ సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పురుషుల జట్టు విజయం సాధించింది. 54-36 తేడాతో నేపాల్ జట్టును భారత్ చిత్తు చేసింది.

### మార్స్ పై రాత్రి ఎలా ఉంటుంది...

చీకటి పడిందంటే.. ఆకాశంలో చందమామ, నక్షత్రాలు కనువిందు చేస్తాయి. పౌర్ణమి వంటి సమయంలో అయితే వెన్నెలతో కాస్త వెలుగు ఉంటే... అమావాస్య సమయంలో చీకటి దట్టంగా అలుముకుంటుంది. మరి మన సౌర కుటుంబంలో జీవం ఉనికి ఉండే అవకాశమున్న మార్స్ (అంగారకుడి)పై రాత్రి ఎలా ఉంటుందో తెలుసా?



## సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి బిగ్ రిలీఫ్

- అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలపై పరువునష్టం కేసు
- పరువునష్టం కేసు వేసిన బీజేపీ కార్యకర్త
- బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయగలరన్న రాహుల్ తరపు న్యాయవాది

న్యూఢిల్లీ,జనవరి20,(నిజం చెపుతాం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. లోక్ సభ ఎన్నికలకు ముందు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి రాహుల్ పై పరువునష్టం కేసు నమోదయింది. ఈ కేసులో రాహుల్ పై క్రిమినల్ విచారణను నిలిపివేస్తున్నట్టు సుప్రీంకోర్టు తెలిపింది. రాహుల్ పై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా వేసిన పరువునష్టం కేసును కొట్టివేసింది.

## సినీ నటుడు విజయ్ రంగరాజు కన్నుమూత



- చెన్నైలోని ఆసుపత్రిలో గుండెపోటుతో కన్నుమూసిన విజయ్ రంగరాజు
- పూణెలో పుట్టి ముంబైలో పెరిగిన రంగరాజు
- 5 వేలకు పైగా చిత్రాల్లో నటించిన రంగరాజు

చెన్నై,జనవరి20,(నిజం చెపుతాం) టాలీవుడ్ లో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు విజయ్ రంగరాజు కన్నుమూశారు. చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. వారం క్రితం హైదరాబాద్ లో ఒక సినిమా షూటింగ్ లో ఆయన గాయపడ్డారు. దీంతో చికిత్స కోసం ఆయన చెన్నైకి వెళ్లారు. అక్కడ చికిత్స తీసుకుంటూ గుండెపోటుకు గురై కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు.


## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం...

### హైదరాబాద్ యువకుడు రవితేజ మృతి



హైదరాబాద్,జనవరి20,(నిజం చెపుతాం) అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. మరో తెలంగాణ విద్యార్థి దుండగుల కాల్పుల్లో మృతి చెందాడు. నెల రోజుల క్రితం తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి దుండగుల కాల్పుల్లో మృతి చెందాడు. ఈ వార్త మరవక ముందే మరో హైదరాబాదీ యువకుడు కాల్పుల్లో మృతి చెందడం అతని కుటుంబంలో విషాదాన్ని నింపింది.

## చౌటుప్పల్ లో రన్నింగ్ కారులో మంటలు..



హైదరాబాద్,జనవరి20,(నిజం చెపుతాం) హైవేపై వేగంగా దూసుకెళుతున్న కారులో ఒక్కసారిగా మంటలు రేగడంతో సడెన్ బ్రేక్ వేసి డ్రైవర్, ప్రయాణికులు బయటపడ్డారు. మంటల్లో కారు మొత్తం దగ్ధమైంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ కారులో చౌటుప్పల్ సమీపంలో వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.

### కుంభమేళాతో 12 లక్షల మందికి

## తాత్కాలిక ఉపాధి

- వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా లెక్కలు



- పర్యాటక, ఆతిథ్య రంగంలో 4.5 లక్ష మందికి ఉపాధి!
- రవాణా రంగంలో 3 లక్షల మందికి ఉపాధి!

యూపీ జనవరి20,(నిజం చెపుతాం) యూపీలో ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాతో దాదాపు 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభిస్తోందని గ్లోబల్ టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ ప్రొవైడర్ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ అంచనా వేసింది. వివిధ రంగాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆ సంస్థ సీఈవో సచిన్ అలగ్ లెక్కలు వేశారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26న ముగుస్తుంది. 45 రోజుల పాటు జరగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమానికి 40 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా. ఈ కార్యక్రమంతో యూపీలో ఆర్థికవృద్ధి, తాత్కాలిక ఉపాధి కల్పన జరుగుతుందని సచిన్ అలగ్ అభిప్రాయపడ్డారు.

2

## ఏపీలో 25 మంది ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు, బదిలీలు

అమరావతి,జనవరి20,(నిజం చెపుతాం) ఏపీలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు, బదిలీలు జరిగాయి. 25 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది.. సీఆర్డీఏ కమిషనర్ గా కన్నబాబును నియమించారు. ముఖ్యమంత్రి ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ ను నియమించారు. ఆయనకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అజయ్ జైన్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బి.రాజశేఖర్ ను నియమించారు. పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ గా సంపత్ కుమార్ నియమించారు. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.



### కష్టం వచ్చినప్పుడే నాయకుడి

## విలువ తెలుస్తుంది

### కేసీఆర్ మాట్లాడే సమయంలో ఆంధ్రాలో కూడా ఎంతోమంది ఆసక్తిగా వినేవారు

2

హైదరాబాద్,జనవరి20,(నిజం చెపుతాం) కేసీఆర్ మాట్లాడే సమయంలో ఆంధ్రాలో కూడా ఎంతోమంది ఆసక్తిగా వినేవారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మాట వింటే ధైర్యం వస్తుందనుకునే వారు చాలామంది ఉన్నారన్నారు. కేటీఆర్ ఇవాళ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్నారు. కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడని...

- కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్న కేటీఆర్
- కేసీఆర్ కార్మికుల కోసం ఎంతో చేశాడన్న మాజీ మంత్రి
- సీఎం అయ్యాక మాత్రమే కేసీఆర్‌కు కార్మికులపై ప్రేమ కలిగిందనుకుంటే పొరపాటు
- కేసీఆర్ తెలంగాణ సాధన కోసం యూపీఏ నుంచి బయటకు వచ్చారు

### హైడ్రా కార్యాలయంలో

## ఫిర్యాదుల వెల్లువ..

- ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైడ్రా
- సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన రంగనాథ్
- సాయంత్రం ఆరు గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ



హైదరాబాద్,జనవరి20,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో గల హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈరోజు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి.బాధితుల నుంచి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హైదరాబాద్ నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు పలు అధికారాలను కట్టబెట్టింది. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది.

### గవర్నర్ ప్రతిభా పురస్కారాల

## జాబితాను విడుదల

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇవ్వాలని గవర్నర్ నిర్ణయం
- ఈ నెల 26న పురస్కారాలు అందించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- పురస్కార గ్రహీతల్లో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సహా పలువురు

2



### కవిత ఫొటోలు మార్ఫింగ్ చేశారు...

## చర్యలు తీసుకోండి

- మార్ఫింగ్ ఫొటోలు పోస్ట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- మార్ఫింగ్ ఫొటోలతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

2



హైదరాబాద్,జనవరి20,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఫొటోలను మార్ఫింగ్ చేశారని, అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మహిళా విభాగం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కవిత ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన 'అర్వింద్ అన్న ఆర్మీ' అనే ట్విట్టర్ హ్యాండిల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...




- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన లోకేశ్
- జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం
- అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్
- ప్రాజెక్టులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని హామీ

జనవరి20,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (%ా+ూా%) ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన %ా+ూా% బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. 2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ 'ఉడ్స్ శంషాబాద్' ప్రాజెక్టులో 153 వృక్షజాతులకు చెందిన 4.5 లక్షల చెట్లతో అతిపెద్ద 'మియావాకీ ఫారెస్టు'ను సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, %ా+ూా% బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు.

# కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్న కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..**

2014 జూన్ 2న కేసీఆర్ అధికారంలోకి వస్తే... అదే నెల 21న హమాలీలను పిలిచి వారి సమస్యలపై మాట్లాడారన్నారు. కార్మికుల గురించి పట్టించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తప్ప ఎవరూ లేరన్నారు. కష్టం వచ్చినప్పుడే నాయకుడి విలువ తెలుస్తుందన్నారు. క్రికెట్ మ్యాచ్ కోసం కూర్చున్నట్లు కేసీఆర్ కరోనా సమయంలో ప్రెస్ మీట్ కోసం కూర్చునే వారని వెల్లడించారు. కరోనా సమయంలో ఇటుక బట్టీలు, హెూటళ్లలో పని చేసేవారు... ఇలా ఎంతోమంది కార్మికులు తెలంగాణలో ఉన్నారని, వారు మన రాష్ట్రం వారు కాకపోయినప్పటికీ కేసీఆర్ మానవత్వం చూపారన్నారు. వారు మన రాష్ట్రం కాకపోయినా మన అభివృద్ధిలో వారు భాగస్వాములు అని కేసీఆర్ అన్నారని వెల్లడించారు.సీఎం అయ్యాక మాత్రమే కేసీఆర్‌కు కార్మికులపై ప్రేమ కలిగిందనుకుంటే పొరపాటు అని, 2004లో కేసీఆర్‌కు యూపీఏ హయాంలో తొమ్మిది నెలల పాటు కేసీఆర్‌కు ఏ పోర్ట్‌ఫోలియోను ఇవ్వలేదని, ఆ తర్వాత కూడా ఏరికోరి కార్మిక శాఖను తీసుకున్నారని కేటీఆర్ చెప్పారు. అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం 2005లోనే కేసీఆర్ కమిటీని వేశారన్నారు. ఆ తర్వాత కేసీఆర్ తెలంగాణ సాధన కోసం యూపీఏ నుంచి బయటకు వచ్చారని, దీంతో అసంఘటిత కార్మికులను సంఘటితం చేసే పని అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ఏడాది కాలంలో లక్షా నలభై వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి అసలు ఏం చేశాడని ప్రశ్నించారు.

# కుంభమేళాతో దాదాపు 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి

**మొదటిపేజీ తరువాయి..**

ఈ ప్రభావం పలు రంగాలపై కనిపిస్తోందన్నారు. ఒక్క పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనే సుమారు 4.5 లక్షల మందికి ఉపాధి లభించవచ్చని వ్యాఖ్యానించారు. హెూటల్ స్టాఫ్, టూర్ గైడ్, పోర్టర్లు, ట్రావెల్ కన్సల్టెంట్లు, ఈవెంట్ కోఆర్డినేటర్లుగా పలువురికి పని దొరుకుతుందని పేర్కొన్నారు.రవాణా రంగంలో డ్రైవర్లు, సప్లై చైన్, చైన్ మేనేజర్లు, ఇతర సేవలు అందించేందుకు 3 లక్షల మంది అవసరం ఉండవచ్చన్నారు. తాత్కాలిక వైద్య శిబిరాలతో 1.5 లక్షల మంది నర్సులు, పారామెడిక్స్, ఇతర వైద్య సిబ్బందికి అవకాశాలు దక్కుతాయన్నారు. దర్శన్ యాప్స్, రియల్ టైమ్ ఈవెంట్ అప్‌డేట్ ప్లాట్‌ఫామ్స్, సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాల్లో సేవలు అందించడానికి దాదాపు 2 లక్షల మంది అవసరం ఉండటంతో ఐటీ రంగ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతుందన్నారు.

# గవర్నర్ ప్రతిభా పురస్కారాల జాబితాను ప్రకటించిన గవర్నర్ కార్యాలయం

**మొదటిపేజీ తరువాయి..**


వర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం నాలుగు రంగాలకు చెందిన వారికి పురస్కారాలు అందించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం అవార్డుకు ఎంపికైన ఎనిమిది మందితో కూడిన జాబితాను గవర్నర్ కార్యాలయం వెల్లడించింది.వివిధ రంగాల్లో సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ పురస్కారాలను అందించనున్నారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాలలో గత ఐదేళ్ళుగా సేవలు అందిస్తున్న వారికి ప్రతిభా పురస్కారాలను అందిస్తారు.అవార్డు కింద రూ.2 లక్షలతో పాటు జ్ఞాపికను అందిస్తారు. అవార్డుకు ఎంపికైన వారిలో దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజీ దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగరావు-పీ.బీ.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్‌ను ఎంపిక చేశారు.

# కవిత ఫొటోలు మార్ఫింగ్ చేశారు... చర్యలు తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ జాగృతి ఫిర్యాదు 'అర్వింద్ అన్న ఆర్మీ' అనే ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ఫోటోలు పోస్ట్ చేశారని ఫిర్యాదు వారి వెనుక ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.ఈరోజు మేడ్చల్ జిల్లా తెలంగాణ జాగృతి మహిళా అధ్యక్షురాలు, కార్పోరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో పలువురు సైబర్ క్రైమ్ పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. ఫొటోలు మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన కీలక నాయకుడి ఆర్మీ అంటూ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజపేట నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్



రాజపేట,జనవరి20(నిజంచెపుతాం) రాజపేట మండలం నూతన ఎస్ఐ గా అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలుస్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా...?

**- ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారు..?**

**- ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి ప్రభుత్వ ఐటిఐ దగ్గర అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి**





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20(నిజం చెపుతాం)గత పది సంవత్సరాల నుండి అనేకమంది ప్రజలు ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణం భువనగిరి ఐటిఐ దగ్గర జాతీయ రహదారి పైన అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. సోమవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర నేషనల్ హైవే దాటి రామకృష్ణాపురం పెంచికల్ పహాడ్ తోపాటు ఇతర గ్రామాలకు వెళ్లడానికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా నర్సింహ, అమరెందర్ పాల్గొని మాట్లాడుతూ...రామకృష్ణాపురం, పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి భువనగిరికి ఇతర ప్రాంతాలకు నిత్యము వివిధ అవసరాల కోసం విద్యా,వైద్యము, ఉపాధి,వ్యాపారము, చేతివృత్తిదారులు, రైతులు,వ్యవసాయ కూలీలు వందలాదిమంది రాకపోకలు కొనసాగిస్తున్నారని అన్నారు. కానీ రోడ్డు దాటడానికి సరైన మార్గం లేక అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో రోడ్డు దాటుతూ..ప్రమాదాల గురై తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఇప్పటికే కేర్చుపల్లి మాజీ సర్పంచి భర్త బాలరాజు, చీమల కొండూరుకు చెందిన బుగ్గ కిష్టయ్య, పోచంపల్లికి సంబంధించి సత్తిరెడ్డి లాంటి వాళ్లు 20 మందికి పైగా చనిపోయి 80 మందికి పైగా గాయపడి అంగవైకల్యంతో వికలాంగులుగా మారారని ఆవేదన వెలిబుచ్చారు. గాయపడిన వాళ్లు తమ వైద్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారని నేటికీ పని చేసే పరిస్థితులు లేరని, చనిపోయిన వ్యక్తుల కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఆనాడు రోడ్డు నిర్మాణం జరిగిన నాడే అండర్ పాస్ నిర్మాణం చేపట్టేది ఉండనని ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు స్పందించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని, చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారంతో పాటు నెల నెల పెన్షన్ ఇవ్వాలని లేకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మ,అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య,కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి,కంచి మల్లయ్య,సిల్వేరు మధు,కళ్లెం సుదర్శన్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,సిపిఎం భువనగిరి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా





కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,మాజీ మార్కెట్ కమిటీ వైచైర్మన్ అబ్బగాని వెంకటేశం, భువనగిరి మండలం మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు,పెంచికలపహాడు మాజీ సర్పంచ్ సిల్వేరు పుష్ప,బాల్ద ఐలయ్య, వీరవెల్లి మాజీ ఎంపిటిసి రాచమల్ల లక్ష్మి,కేర్చిపల్లి మాజీ సర్పంచి దయ్యాల విజయ,సింగిల్ విండో డైరెక్టర్ చింతల వెంకటరెడ్డి,ఆయా గ్రామాలకు సంబంధించిన వాకిటి వెంకటరెడ్డి, కొలను రామ్ రెడ్డి,బుగ్గ చంద్రమౌళి,దొడ్డి దొడ్డి బిక్షపతి,కొమురవెల్లి వెంకటరెడ్డి,బాలల రాములు,భువనగిరి రాములు,శివ,రాహుల్, చంద్రమౌళి,భాగ్యమ్మ, పుష్ప,శేఖర్ రెడ్డి, అశోకు,బలరాం, పారిజాత,జనార్ధన్, అశోక్,యాదగిరి, మైసయ్య,పోషయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మైన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**- డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ**

సంస్థాన్ నారాయణపురం,జనవరి20,(నిజం చెపుతాం):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభల ద్వారా తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా పథకాలను ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలకు గురికాకుండా అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇట్టి సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొవానిసమావేశంలో మందుగుల బాలకృష్ణ తెలియజేశారు.ఇప్పుడు కొత్త రేషన్ కార్డులో పేర్లు రానివాళ్లు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని.ప్రభుత్వం మంత్రులు పదేపదే చెప్పుచున్నారని ముఖ్యమంత్రి వెనుముల రేవంత్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలు గ్రామ సభల ద్వారా ఈ 4 నాలుగు గ్యారెంటీ పథకాలను లబ్ధి పొందాలని అధికారులకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దీన్ని ప్రజలు గమనించి అర్థము చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరనైనది.సంక్షేమ పథకాల లో లబ్ధిదారుల లిస్టులో పేర్లు రానివారు ఈ 4 నాలుగు గ్యారెంటీలకు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించిందని ప్రజలు రైతులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని పత్రికాముఖంగా మీకు తెలియపరుస్తున్నాము.అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళ్లి గ్యారెంటీ పథకాలను పొందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెక్కిడి బాల్రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు వడ్త్యా జగ్రం,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,మాజీ సర్పంచ్ సరిపల్లి



సత్యనారాయణ,ఈద శంకరయ్య,రేవనపల్లి బిక్షపతి,వడ్ధ్య రాజు,మహేశ్వరం విగ్నేశ్వర్,ఉప్పల రాజయ్య,రాస మల్ల గాలయ్య,ఎండి ముత్తుజ,తదితరులు,పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలోనీ పేదలకు ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి

**- కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

ఆలేరు జనవరి 20 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశము మొరిగాడి రమేష్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని,ఓకే ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు ఉండి అవస్థలు పడుతున్నారని,ప్రభుత్వాలు పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలేరు పట్టణంలోని పేదలకు మొదటి విడతలో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణానికి వివిధ కారణాల రీత్యా అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నారని దశాబ్దాలుగా ఇక్కడ అద్దె ఇళ్లలో నివాసం ఉండి జీవనం సాగిస్తున్నారని,పట్టణం లో దశాబ్దాలు గడిచినప్పటికీ సెంటు భూమి కొనుక్కోలేని పరిస్థితులలో అనేక పేద కుటుంబాలు ఉన్నాయని,ఇండ్ల నిర్మాణం కోసం స్థలం లేని పేదలకు వెంటనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు ప్రతి సంక్షేమ పథకానికి అర్హత కోసం తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా చెప్తున్నప్పటికీ గత 15 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారని,దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి సైతం రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే అర్హులైన పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా





నాయకులు ఎంఏ.ఇక్బాల్,పట్టణ నాయకులు వడ్డేమాన్ బాలరాజు,బొప్పిడి యాదగిరి,కాసుల నరేష్,ఘనగాని మల్లేష్,గొడుగు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధనగ్న ప్రదర్శనతో రైతుల నిరసన..

రాజపేట, జనవరి20(నిజంచెపుతాం) రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపి రైతాగానికి సాగునీరు అందించాలని అఖిలపక్ష రైతుల జేఏసీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు.అందులో భాగంగా సోమవారం గాంధీ చౌరస్తా వద్ద రైతులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్ మాట్లాడుతూ.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న గొలుసుకట్టు చెరువులను నింపి, ఒక్క రాజపేట మండలానికి తన సొంత నిధులతో చెరువులు నింపుతామని హామీ ఇచ్చి నెలలు గడుస్తున్న రాజపేట మండలానికి చుక్క నీరు రాలేదని ఎద్దేవా చేశారు.ఇక్కడి ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటు పోయి,500నుంచి 1000 ఫీట్ల వరకు బోర్లు వేసినా ఇక్కడి ప్రాంతంలో చుక్క నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సాగునీరు లేక సేద్యాని యోగ్యమైన భూములు కూడా నిరుఉపయోగంగా ఉన్నాయన్నారు. రాజాపేట మండలంలోని అన్ని చెరువులు నింపి రైతులకు సాగునీరు అందించే వరకు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, చిగుల సిద్దులు, బీరయ్య, చలమలపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిజాన్ని నిర్భయంగా రాయడమే నిజం చెపుతాం పత్రిక



**- నారాయణపురం ఎస్సై జగన్**

**- నిజం పత్రిక క్యాలెండర్ ని ఆవిష్కరించిన ఎస్సై జగన్**

సంస్థాన్ నారాయణపురం,జనవరి20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిజం చెపుతాం దినపత్రిక రిపోర్టర్ సింగం కృష్ణ ఆధ్వర్యంలో పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ నారాయణపురం ఎస్సై జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిపోర్టర్ సింగం కృష్ణ ప్రతి సమస్యను వెలికి తీసి నిజాన్ని నిర్భయంగా రాస్తున్న రిపోర్టర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త వేదిక సూర్య విలేకరి బుగ్గ రాములు,తెలంగాణ కేసరి విలేకరి కృష్ణ కుమార్,క్యూ న్యూస్ విలేఖరి గంగాపురం సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ



**- ఆవిష్కరించిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి**

**- బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం**

సంస్థాన్ నారాయణపురం జనవరి20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిజం చెపుతాం రిపోర్టర్ సింగం కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం నిజం చెపుతాం పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసేటువంటి విలేకరి సింగం కృష్ణ అని ప్రజా సమస్యలను ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు చేరవేసే విలేకరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేశం,విడెం సాయి కిషోర్ నేత,రాచకొండ గిరి,గునిగంటి రాజు,ఉప్పల అంజయ్య,ఉప్పల రాజయ్య,దూసరి నారాయణ,జనార్ధన్ రెడ్డి,దేశగోని కృష్ణ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఐడి కార్డులు అందజేత



సంస్థాన్ నారాయణపురం,జనవరి20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల ఉపాధ్యాయులకు ఐడి కార్డ్స్ పంపిణీ కార్యక్రమం పిఆర్టియుసి,టిఎస్ నారాయణపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇట్టి ఐడి కార్డులను రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి,యాదాద్రి జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గడసంతుల మధుసూదన్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్,ప్రధాన కార్యదర్శి ఆనంద్,ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహ్మా రెడ్డి,మాజీ అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్,నారాయణపూర్ మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఉదయ,వేణుగోపాల్,సురేందర్ రెడ్డి ఉష,నారాయణపూర్ మండల శాఖ అధ్యక్షులు నంద్యాల చలపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శి దోర్నాల రాము,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కాలం అనిల్ కుమార్ రెడ్డి,రాష్ట్ర జిల్లా మండల బాధ్యుల,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# మునిసిపల్ చైర్మన్ లకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

**- టీడీఎస్ నిధుల విడుదల పట్ల హర్షం**

**- సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**- తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**




చౌటుప్పల్,జనవరి 20(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మన్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. సోమవారం మున్సిపల్ చాంబర్స్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ మేయర్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల మేరుగైన అభివృద్ధిని సమర్ధంగా విధులు నిర్వహంచే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ గాంధీ,స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే సంకల్పంతో 73,74వ రాజ్యాంగ సవరణ చేస్తే దానిక తూట్లు పోడిచే విధంగా గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక, పంచాయతీ రాజ్ నూతన చట్టాలను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. చట్ట సవరణ వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అయి పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అధికారాలను ప్రభుత్వ అధికారులకు అప్పగించి పాలక వర్గాలపై ఆజాయాయిషి చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విఫలమై భవిష్యత్లో ద్వితియ శ్రేణి నాయకత్వం రాకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్నా పురపాలక చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ చరిత్రలో గత ప్రభుత్వ విధానాల వల్ల పురపాలికలు చితికి పోయాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత పదకొండు ఎండ్లుగా పేరుకుపోయిన టిడిఎస్ ను సుమారు రూ.2700,కోట్ల విడుదల చేసి ప్రజాపాలనకు దిక్సూచిగా నిలిచారని అన్నారు. ఈ నిధుల విడుదల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తు సిఎం కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి నిధులను తక్షణం అభివృద్ధికి వెచ్చించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ నిధులు రాష్ట్ర ఖజానా ద్వారా కాకుండా మున్సిపల్ సాధరణ నిధుల కింద ఖర్చు చేసే వేసులుబాటు కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డి నీ కోరారు.

# ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20(నిజం చెపుతాం)ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి బోలగాని జయ రాములు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో వారి సంక్షేమానికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యము చేస్తున్నదని ఇప్పటికైనా ప్రభుత్వం కల్లుగీత కార్మికుల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని వారికి రావలసిన పెండింగ్ ఎక్స్ గ్రేషియాలను బాధిత కుటుంబాలకు తక్షణమే అందించాలని. నందనంలో తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ నీర కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని. వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ మోకు లను తక్షణమే అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధితులకు అందించాలని. జిల్లాలో వృత్తి చేస్తున్న ప్రతిగీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని కోరుతూ జరిగిన మహా ధర్నా జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... చేతి చేతి వృత్తులలో అతి ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని గీత కార్మికులు తమ జీవన ఉపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో మన జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారని వారందరికీ ఎక్స్ గ్రేషియాలు మంజూరు అయినవి కాని ప్రభుత్వము వాటికి నిధులు కేటాయించకపోవడంతో అట్టి కుటుంబాలు చాలా దీన అవస్త పరిస్థితులలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలని. భువనగిరి మండలం నందనం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో శంకుస్థాపన చేసిన తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ. నీరా కేంద్రం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం చాలా బాధాకరం అని గత ప్రభుత్వం శిక్షణ కేంద్రానికి కావాల్సిన బిల్డింగు. యంత్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిందని ఇప్పుడైనా నీర కేంద్రాన్ని వెంటనే ఈ ప్రభుత్వం ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరుతున్నామని అదేవిధంగా జిల్లాలో వృత్తి చేస్తున్న 18 వేలకు పైగా గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాల నివారణ కోసం ఇస్తున్న సేఫ్టీ మోకులను అందించాలని,వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని,ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలుగా ఇవ్వాలని,వృత్తి చేస్తున్న గీత కార్మికుడు సహజ మరణం పొందిన ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా గీతన్న బీమా పథకం వర్తింపజేయాలని ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ప్రతి సొసైటికి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి. ఈత చెట్ల పెంపకానికి కావలసిన నీటి సదుపాయం ప్రభుత్వమే కల్పించాలని. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్,గాజుల ఆంజనేయులు,నమిలే మహేందర్,అంతటి అశోక్,జిల్లా నాయకులు మారగోని శ్రీరామ మూర్తి, కొక్కొండ లింగయ్య,పండాల మైసయ్య,రంగ కొండల్,కొండ అశోక్, బావండ్ల పల్లి బాలరాజు, పులి భిక్షం,ఎర్ర రవీందర్, సీసా కృష్ణ,ఎరుకల బిక్షపతి,చెరుకు బాలరాజు,మారగోని అశోక్,నిడిగొండ బాలరాజు,కుర్మిండ్ల ఈశ్వర్,మిట్ట శంకరయ్య,పబ్బతి మల్లయ్య,బత్తిని సత్యనారాయణ,బీసు సత్తయ్య,పంజాల నరసయ్య చెరుకు మల్లేష్,పరకాల అంజయ్య,పూజారి కుమార స్వామి,పంజాల సైదులు,సూదగాని సత్య రాజయ్య,ఎరుకలి పాపయ్య,బుడిగె బిక్షపతి,బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్, గాజుల మల్లేష్,మా టూరు కృష్ణమూర్తి, సూదగాని పర్శరాములు, గడ్డమీది రామచందర్. బాధితులు తోట ఆంజనేయులు, బొల్లెపల్లి సత్తయ్య,రమేష్,పొన్న గాని సుప్రజ జిల్లా లోని అన్ని మండలాల మండల అధ్యక్షులు కార్యదర్శులు వివిధ సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలేరులో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు

ఆలేరు జనవరి 20 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం 20వ తారీఖు నుండి 26వ తారీఖు వరకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు అనేక సమస్యల గురించి సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. గతంలో ప్రజా పాలనలో అనేక దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది కానీ ఏ ఒకటి పరిష్కారం కాలేదు,ఇప్పటికైనా ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో చేసే వాళ్లకు రెండు ఏకరాల నుండి లోపల ఉన్న వాళ్లకు ఆత్మీయ భరోసా పథకం ప్రభుత్వం ఇవ్వాలని,12 వేల రూపాయలు కరువు భత్యం ప్రభుత్వం ప్రకటించడం సంతోషం కానీ నిరుపేదలకు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు దరఖాస్తు పెట్టుకున్న వాళ్లకు రాకుండా కొందరికి మాత్రమే రావడం జరిగిందనీ,అందరికీ ఇండ్లు ఇవ్వాలని రేషన్ కార్డు ఇవ్వాలని అదే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి,ఆత్మీయ భరోసా పథకం కింద అతి పేదవాళ్లకు ఇస్తే ప్రభుత్వానికి బాగుంటుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరబోయిన స్వామి,ధారవోదయ నాగమణి,పూలమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి 24 వరకు గ్రామ సభలు...

తుర్కపల్లి జనవరి 20(నిజం చెపుతాం) : నేటి నుండి 24వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు నాలుగు టీములుగా విభజించినట్లు తెలిపారు. ఒక్కరోజుకు 8 గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 21న వెంకటాపూర్ ,వేల్పుపల్లి, తిరుమలపూర్, కోనాపూర్, పెద్ద తండా, బద్దు తండా, గొల్లగూడెం, వీరారెడ్డిపల్లి 22న బబ్లు నాయక్ తండ ,ధర్మారం, గోపాల్పూర్, ఇబ్రహీంపూర్, చొక్ల తండ, జేతురాం తండా, బిల్య నాయక్ తండ, ఇంద్రనగర్, 23న చిన్న లక్ష్మాపూర్, దత్తాయిపల్లి, దయ్యం బండ తండా, కొండాపూర్, రాంపూర్ తండా, రామోజీ నాయక్ తండ ,మల్కాపూర్, నాగాయపల్లి 24న గంధమల్ల ,మాదాపూర్, ములకలపల్లి, తుర్కపల్లి, వాసాలమర్రి ,రుస్తాపూర్ పల్లెపహాడ్, మోతీరాం తండా లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, డి ఈ శైలేందర్, కార్యాలయ సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రామచంద్రారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టి ఏ లు, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ శాఖ అధికారులు అధికారులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**- ఆర్. ఏ. ఎస్.పి. ఆశాలత**

బోనకల్, జనవరి 28. చెపుతాం:మధిర నియోజక వర్గ స్థాయి ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి అయిన ఆర్. ఏ. ఎస్.పి. ఆశాలత ముష్టి కుంట్ల, చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ లను సందర్శించి రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేసి, సోమవారం సాయంత్రం వరకు సర్వే పూర్తి చేయవలసినదిగా అదేశించినారు. ఈ కార్యక్రమములో మండల ప్రత్యేక అధికారి కడారు విజయ భాస్కర రెడ్డి, ఎంపీడీవో ఆర్.రమాదేవి, ఎంపీఓ వి.వి.ఎస్. శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఏజెఆర్ ఫౌండేషన్



వలిగొండ జనవరి 20 (నిజం చెపుతాం)మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దంతూరి చంద్రయ్య గౌడ్ ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని ఎజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో మృతిని కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులు దంతూరి యాదయ్య, దంతూరి సత్తయ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దంతూరి నరేష్ కుమార్ గౌడ్, దంతూరి శంకరయ్య, దంతూరి రాములు, నరేష్, శ్రీనివాస్ నరసింహ, లక్ష్మయ్య, సర్వయ్య, నాగేష్, గోపి, రాజు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల ఎంపిక కోసం ప్రతి గ్రామంలో గ్రామ సభలు

**-ఎంపిడిఒ జితేందర్ రెడ్డి**



వలిగొండ జనవరి 20 (నిజం చెపుతాం)మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం రోజు నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల ఎంపిక కొరకు ఈనెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వివిధ పథకాల ఎంపికలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని వలిగొండ ఎంపీడీవో డి. జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 మంగళవారం అక్కంపల్లి, చిత్తపురం, దాసిరెడ్డిగుడెం, దుప్పెల్లి, ఎదుళ్ళగూడెం, గోకారం, గొల్నేపల్లి, కంచెనపల్లి, నర్సయగూడెం, 22 నాడు బుదవారం గోపరాజు పల్లి, గురునాథ్ పల్లి, కేర్చిపల్లి, లోతుకుంట, యం.తుర్కపల్లి, మందాపురం, ముద్దాపురం, నాగారం, పులిగిల్ల, సంగెం, టేకుల సోమవారం, 23 నాడు గురువారం జంగారెడ్డిపల్లి, లింగరాజు పల్లి, మొగిలిపాక, నర్సాపురం, నాతాళ్లగూడెం, రెడ్లరేపాక, సుంకిశాల, వలిగొండ, వర్కట్ పల్లి, వెంకటాపురం, 24 నాడు శుక్రవారం జాలుకాలువ, నెమలికాల్వ, పహిల్వాన్ పురం, ప్రొద్ధటూర్, వెల్వర్తి, వేములకొండ, అరూర్, గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఆయా గ్రామ సభలలో లబ్ధిదారులు పాల్గొని గ్రామసభలో లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలని ఎంపీడీవో మండల ప్రజలకు తెలియజేశారు .

## భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ఎన్ వి ఎస్ ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నాం. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనది, సర్వోన్నతమైనది.గత నెలలో భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవంపై పార్లమెంట్ ఉభయ సభల్లో సమగ్ర చర్చ జరిగింది. ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థాల అభివృద్ధితో పాటు పేదలు,అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "రాజ్యాంగం వర్తమానానికి మరియు భవిష్యత్తుకు మార్గదర్శి. నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే"అన్ని అన్నారు.రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో చేసిన ప్రసంగం మనందరికీ స్ఫూర్తిదాయకం ప్రతి కార్యకర్త ఈ విషయాన్ని సామాన్య ప్రజలకు చేరవేయాలి అన్ని అన్నారు. "సంవిధాన్ గౌరవ్ అభియాన్"లో బాగంగా జనవరి 22,23, 24వ తేదీలలో,ఎస్సీ,ఎస్టీ, బీసీ హాస్టళ్ళు మరియు బసీలలో, సంపర్క్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సేవలు,రాజ్యాంగం పట్ల బిజెపి నిబద్ధతను యవతలో ప్రచారం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఎన్నో సార్లు అవమానించింది అంబేద్కర్ గారిని ప్రత్యక్ష ఎలక్షన్లు కావాలనే ఉడకట్టిన చరిత్ర కాంగ్రెస్కే ఉంది అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ పోతుంశెట్టి రవీందర్ దాసరి మల్లేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ నాయకులు నల్ల నర్సింగ్ రావు,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డి ఎల్ ఎన్ గౌడ్,మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి,ఎస్టి మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బుగ్గ దేవేందర్,జిల్లా




కార్యదర్శి కాదురీ అచ్చయ్య, ఉపాధ్యక్షులు పన్నల చందరాశేకర్ రెడ్డిరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్ర శేఖర్,రచ్చ శ్రీనివాస్,నాయకులు మేడి కోటేష్,రామ కృష్ణ, సురేష్ రెడ్డి,గంగేష్,శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్,నర్సింమ రావు ఇది చారి ఉషా కిరణ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇండ్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇండ్లు ఇవ్వాలి...

**- బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 20(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇండ్లు లేని నిరుపేదలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలి అని బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం భువనగిరి



మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు ఖజా అజిముద్దీన్, దిడ్డికాడి భగత్,పంగరెక్క స్వామి నాయకులు ఇట్టబోయిన గోపాల్,చేన్న మహేష్, కుశంగల రాజు,తుమ్మల పాండు కో-ఆప్షన్ సభ్యులు అఫ్జల్ నాయకులు బర్రె రమేష్, తాడూరు బిక్షపతి, ఇక్బాల్ చౌదరి,కాజం, బబ్లు,ఇస్మాయిల్ కాలేరు లక్ష్మణ్ సుభాష్,రహీం, నయీమ్,శాగంటి నరసింహ,నితీష్, సూరజ్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నిజం చెబుతాం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



సంస్థాన్ నారాయణపురం,జనవరి20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నిజం చెపుతాం రిపోర్టర్ సింగం కృష్ణ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,పల్లగట్టు తండా కార్యదర్శి గంగారాం,నిజం చెపుతాం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజం చెపుతాం పత్రిక ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు అధికారులకు చేరవేయడంలో వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో ముందుంటున్నదని పత్రికను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## మధురస్మృతులు... మదిలో మెదిలిన వేళ...





**- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

చౌటుప్పల్,జనవరి 20(నిజం చెపుతాం):ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.. అంటూ 21 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకేచోట కలుసుకున్నారు. మధురస్మృతులను నెమరేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తారతమ్యాలు లేని లేత వయసులో చదువుతూ స్నేహితులైన వారంతా తంగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తికాగానే ఎటు వారు అటు విడిపోయారు.21ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకునేసరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఇదాంత తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే పాఠశాలలో 2003-2004 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. వారంతా ఒకే చోట కలుసుకుని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.

## మాటల్లో కాదు చేతల్లో పనిచేసి చూపుతున్న బాపట్ల మున్సిపల్ కమిషనర్

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పర్యటించారు.11వ వార్డు విశ్వబ్రాహ్మణ కాలనీ, టీచర్స్ కాలనీ నందు పర్యటించి త్రాగు నీటి సరఫరా నమూనాలను సిబ్బందితో దగ్గరుండి తనిఖీ చేశారు. పట్టణ ప్రజలకు త్రాగు నీరు సరఫరా విషయంలో జాగ్రత్తలు వహించి సరఫరా విషయంలో సమస్యలు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. లీకులను గుర్తించి సత్వరమే బాగు చేయాలన్నారు. అనంతరం సూర్యలంక ప్రధాన రహదారి అంతర్గత రహదారుల మలుపుల వద్ద ఉన్న అనధికార ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. వారి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్లు షేక్ ఇమామ్, శివరామకృష్ణ తదిత

## గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

**-మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్**

రాజాపేట,జనవరి20(నిజంచెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ అన్నారు.సోమవారం రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విధివిధానాలను గ్రామసభల్లో ప్రజలకు వివరించి జాబితాని చదివి అర్హులను అర్హులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు.గతంలో ఎవరైనా దరఖాస్తు చేయని వారు



ఉంటే ఈ గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.21 నుంచి 24 వరకు జరిగే గ్రామసభలు 21న కాల్వపల్లి, లక్ష్మక్క పల్లి,బూరుగుపల్లి, రేణికుంట,దూది వెంకటాపురం,కొత్త జాల,22న బసంతాపురం,నేమిలా, సోమవారం, జాల,నరసాపురం, సింగారం, 23న రఘునాథపురం, బొందుగుల,పాముకుంట, రాజాపేట, పుట్టగూడెం, మల్ల గూడెం, 24న బేగంపేట, చల్లూరు, పారుపల్లి,కుర్రారం, కొండేటి చెరువు గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్,ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కిషన్,మండల వ్యవసాయ అధికారి పద్మజ, ఎంఈఓ రమేష్ అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి

### - తెల్లవారు జామునే పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్ భావన ఐఏఎస్..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 20 :-...పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామునే.. తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని రామారావు పేట మూడు లైట్ల జంక్షన్, భానుగుడి జంక్షన్ చార్మినార్ టీ సెంటర్ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణ గురించి ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా కాకినాడ నగరాన్ని క్లీన్డ్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్, ఇన్స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

## శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది విధులు కీలకం

### - వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే "మొబలైజేషన్" కార్యక్రమంలిఅడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

బాపట్ల (నిజం చెపుతాం) శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది విధులు కీలకమని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి రెండు వారాల "మొబలైజేషన్" కార్యక్రమాన్ని సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో అడిషనల్ ఎస్పీ ప్రారంభించారు. సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై పోలీస్ విధులు సమర్ధవంతంగా నిర్వహించడానికి తగిన మెళుకువలు సూచించడంతో పాటు వ్యక్తిగత జీవితంలో కుటుంబ సభ్యులకు ఇవ్వవలసిన ప్రాధాన్యత, తగిన సమయం కేటాయింపు, ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ విధులు నిర్వహించే విధానం తదితర విషయాల గురించి ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ విధులు చాలా కీలకమన్నారు. పోలీస్ ఉద్యోగ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు కఠినమైన శిక్షణ, తగిన మెళుకువలను శిక్షణ సమయంలో నేర్పడం జరుగుతుందన్నారు. ఇతర ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగం భిన్నంగా ఉంటుందన్నారు. పోలీసులు చేసే ప్రతీ పనిలోనూ ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యంతో కూడుకుని ఉంటాయన్నారు. సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో మెలగడం కీలకమన్నారు. వృత్తిరీత్యా పోలీస్ శాఖలో చోటుచేసుకుంటున్న నూతన మార్పులను అందిపుచ్చుకునే విధంగా ఏ.ఆర్ సిబ్బందికి ప్రతీ సంవత్సరం మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ, నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి అవకాశం ఉంటుందన్నారు. బి.డి టీం, పి.ఎస్.ఒ లు, ఎస్కార్ట్, డ్రైవర్స్ తదితర విధుల గురించి, ఫైరింగ్ , డ్రిల్, కవాతు, మాబ్ కంట్రోల్ చేయు విధానం, విఐపి ల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు వారల పాటు జరిగే "మొబలైజేషన్" కార్యక్రమాన్ని ఆఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అడిషనల్ ఎస్పీ సూచించించారు. ఈ కార్యక్రమంలో అడిషనల ఎస్పీ తో పాటు అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంఈఓ -1 ల సమస్యల పై విద్యా శాఖ డైరెక్టర్ కు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం వినతి

పార్వతీపురం, జనవరి 20(నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యాశాఖాధికారి- 1 ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ్ రామరాజు కి వినతి పత్రం సమర్పించినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.సోమవారం విద్యాశాఖ డైరెక్టర్ శ్రీకాకుళం విచ్చేసిన సందర్భంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. ముఖ్యంగా ఎంఈఓ -1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని కోరడం జరిగిందన్నారు. హై స్కూల్ హెచ్ఎం లకు, ఇతర గెజిటెడ్ అధికారులకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ ఉండగా మండలంలో దాదాపు 150 నుండి 200 మంది టీచర్లకు డి డి వో గా ఉన్న ఎంఈఓ-1 ల కు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందికరంగా ఉందని, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ను కోరామన్నారు.అదేవిధంగా ఎంఈఓ -1 లకు 2017 నుండి ఇంతవరకు బదిలీల నిర్వహించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, కావున బదిలీలు నిర్వహించాలని, జీరో సర్వీస్ తో బదిలీలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎంఈఓ -1 లకు రెగ్యులర్ డిప్యూటీ ఈవోలుగా, జిల్లా సెక్టోరియల్ అధికారులుగా, అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లుగా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, పాఠశాలల సందర్శన, తనిఖీలు విధులు నిర్వహిస్తున్న తమకు వాహన సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు.అదేవిధంగా గతంలో దశాబ్దాల కిందట నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రాల (ఎం ఆర్ సి) భవనాలు దాదాపు శిథిలావస్థలో ఉన్నాయని, చాలాచోట్ల ప్రమాదకర పరిస్థితుల్లో ఎంఈఓలు, కార్యాలయ సిబ్బంది తప్పనిసరి పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని, కావున ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విశాలమైన ఎం ఆర్ సి కేంద్రాల భవనాలను నిర్మాణం చేయాలని తదితర సమస్యలపై వినతి పత్రం అందజేశామన్నారు. తమ వినతిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 సంఘ నాయకులు ధనంజయ మజ్జి, జె నారాయణస్వామి, పి జోగారావు, ఎస్ జొరాడు తదితరులు పాల్గొన్నారు.



## బిక్కవోలులో ముమ్మరంగా వాహన తనిఖీలు



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 20 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2025 లో భాగంగా జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ సూచనల మేరకు ఆదివారం19-01-2025న బిక్కవోలులో సామూహికంగా వాహన తనిఖీలు నిర్వహించి రహదారి భద్రత పై వాహన వినియోగదారులకు అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతకు విరుద్ధంగా నడుపుతున్న వాహన దారులను తనిఖీలు చేసి 10 వాహనముల పై కేసులు బుక్ చేసి వి సి ఆర్ లు జారీ చేసారు.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జి. రాధికా దేవి , పి.వి.వి.డి. సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరం



అనపర్తి జనవరి 20 నిజం చెప్పుతాము న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం అనపర్తి మండల పరిధిలో పశు సంబంధిత శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాలు 21 వ తేదీ పీరా రామచంద్రపురం పులగుర్త 22 కొప్పవరం పెడపర్తి 23 దుప్పలపూడి మహేంద్రవాడ 24 లక్ష్మీ నరసాపురం రామవరం 25 పొలమూరు, కుతుకులూరు గ్రామాల్లో నట్టల నివారణ, సన్న జీవల టీకాలు, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చికిత్స, సాధరణ ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్యులు చికిత్స అందజేస్తారు అని అనపర్తి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల డాక్టర్ వై శ్రీనివాసరావు తెలియజేశారు. మరియు ప్రతి ఒక్క పాడి రైతులు అందరూ తమ పశువులను వైద్య శిబిరానికి తీసుకుని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## థియేటర్లలో మౌళిక వసతులపై ఆర్డీవోకు ఫిర్యాదు..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జనవరి 20: సంక్రాంతి పండగ సందర్భంగా విడుదలైన భారీ చిత్రాలకు టికెట్ రేట్లు పెంచుకుని, సామాన్యుల జేబుకు చిల్లులు పెడుతున్నారని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. థియేటర్లలో కనీస సౌకర్యాలు కల్పించకుండా మెయింటినెన్సు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. టాయిలెట్లలో అపరిశుభ్ర వాతావరణం నెలకొందన్నారు. థియేటర్లలో తినుబండారాల ధరలు ప్రదర్శించకుండా ఎక్కువ రేట్లు వసూలు చేసి ప్రేక్షకుల జేబుకు చిల్లులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మూలిగే నక్కపై తాటిపండు చందంగా పరిస్థితి నెలకొందన్నారు. తినుబండారాల ధరలు ప్రదర్శించి దోపిడికి అడ్డుకట్ట వేయాలని పితాని విజ్ఞప్తి చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీ ప్రకటనపై మల్లాడి హర్షం..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 20:-.. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీపై జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నష్టాల నుండి పునరుద్ధరణ ప్యాకేజీ కింద కేంద్రం ?11,440 కోట్లు కేటాయించిందని ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటన వేలాదిమంది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. దీనికోసం కేంద్ర మంత్రులు కుమారస్వామి, నిర్మల సీతారామన్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి స్థాయిలో నిలదొక్కుకునేందుకు లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవడం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవం అయిన స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు పాటుపడిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దళితులపై కక్షపూరిత సాగింపులు అరికట్టాలి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఎదో న్యూస్( రామరాజు) జనవరి 20:-....దళితులమైన తమను కక్షపూరితంగా ఇబ్బందులకు గురిచేస్తున్న పుల్ల గోవిందు పై చర్యలు తీసుకోవాలని సర్పవరం గ్రామానికి చెందిన మాదే లక్ష్మీ, మాదే చంద్రరావు, మాదే నవీన్ జ్యోతి, రాఘవకుమార్ విజ్ఞప్తి చేశారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో నివాసముంటున్న మాదే లక్ష్మీ చంద్రరావు, మాదే నవీన్ జ్యోతి, రాఘవ కుమార్ లు సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో జాయింట్ కలెక్టర్ రాహూల్ మీనా కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దళితులమైన తాము సర్పవరం గ్రామంలో నివాసముంటున్న స్థలాన్ని అగ్రవర్ణ సామాజికవర్గానికి చెందిన పుల్ల గోవింద్ అనే వ్యక్తి గత 10 సంవత్సరాలుగా కాజేయాలని యత్నిస్తున్నారని, సదరు వ్యక్తి దౌర్జన్యానికి తాము లొంగకపోవడంతో తమ పై అమానుషంగా కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఇటీవల తమ అనుచరులతో కలిసి రాత్రి సమయంలో కర్కషంగా తమ ఇంటి బాత్రూం ను కూడా కూల్చివేశారని, ఇదేమిటని ప్రశ్నించగా తమను భయభ్రాంతులకు గురిచేసి తమ స్థలంలో గోడ కట్టి, ఇళ్లు కూడా ఖాళీచేయాలని బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. దయచేసి ఒక్కసారి సంఘటన జరిగిన స్థలానికి వచ్చి దర్యాప్తు చేయించి నిజానిజాలు తెలుసుకుని దోషులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## గ్రామ సచివాలయాలలో స్పెషల్ ఆధార్ క్యాంపులు

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జనవరి 20తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో గల ఆధార్ ఎన్రోల్మెంట్ కాని పిల్లలకు సంబంధిత గ్రామ సచివాలయాలలో స్పెషల్ ఆధార్ క్యాంపులు మంగళవారం నుండి అనగా తేదీ 21.1.2025 నుండి 24.1.2025 వరకు నాలుగు రోజులు ఈ వారంలో నిర్వహింపబడతాయని. ఈ క్రింది తెలియజేసిన షెడ్యూల్ ప్రకారం21.1.2025 తేదీన ఆరికరేవుల, రంగాపురం, బిక్కవోలు -1, కొమరిపాలెం -1 గ్రామ సచివాలయాలలోనూ 22.1.2025 తేదీన మెల్లూరు,బలభద్రపురం -1,బిక్కవోలు -2,కొమరిపాలెం -2 గ్రామ సచివాలయాలలోనూ23.1.2025 తేదీన కొంకుదురు -1, బలభద్రపురం -2,బిక్కవోలు -3,కాపవరం గ్రామ సచివాలయాలలోనూ 24.1.2025 తేదీన కొంకుదురు-2,ఇల్లపల్లి, బిక్కవోలు -4,బలభద్రపురం -3 గ్రామ సచివాలయాలలో ఈ స్పెషల్ ఆధార్ క్యాంపలు నిర్వహించబడునాని . కావున సంబంధిత అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు ఆధార్ ఎన్రోల్మెంట్ కాని అంగన్వాడీ పిల్లలకువారి తల్లిదండ్రులకు తెలియజేసి పిల్లలందరూ ఆధార్ ఎన్రోల్మెంట్ అయ్యేవిధంగా చూడవలెనని బిక్కవోలు ఎంపీడీవో వి శ్రీనివాస్ తెలియజేశారు.

## నగరంలో డిజిపి ఉండగానే ప్రముఖ నాయకుడి పై హత్యాయత్నం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 20:- కాకినాడ నగరం లో డిజిపి ద్వారకాతిరుమలరావు జిల్లా పర్యటనలో జిల్లా పోలీస్ సూపరింటెంట్ కార్యాలయంలో రాష్ట్రంలోనూ జిల్లాలోనూ నేరాల సంఖ్య తగ్గిందని పత్రిక సమావేశంలో చెప్పిన పదినిమిషాల్లోనే కాకినాడ నడిబొడ్డులో ఉన్న జిల్లా పరిషత్తు కూడలి వద్ద గల జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద జనసేన నాయకుడు దుగ్గన బాబ్జీపై కొంతమంది పాత నేరస్తులు అందరూ చూస్తుండగానే కత్తులతో దాడి చేయడానికి ప్రయత్నించగా వెంటనే వన్ టౌన్ కు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నపోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు డిజిపి స్థానికంగా పర్యటనలో ఉండగానే ఈ దాడి జరగడంతో అటు పోలీసులు ఇటు ప్రజలు ఉలిక్కిపడ్డారు పోలీసులు మాత్రం వెంటనే స్పందించి నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు అయితే బాధితుడు మాట్లాడుతూ న్యాయం చేయాలని ప్రయత్నించిన నాపై ఇటువంటి అత్యా ప్రయత్నం చేయడం చాలా హేయమని చర్యని ఈ చర్యలో పాల్గొన్న వారిని పోలీసులు విచారించి వారి వెనుక ఎవరెవరున్నారు ఎవరి హస్తముందో తేల్చి తనకు బాధితులకు న్యాయం చేయాలని వన్ టౌన్ సీఐ నాగ దుర్గారావు కు ఫిర్యాదు చేశారు.

## ఆర్టీసీ డిపోను సందర్శించిన డిజిపి తిరుమలరావు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు), జనవరి 20:-రాష్ట్ర డిజిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు కాకినాడ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిసరాలను పరిశీలించి గ్యారేజ్లో ఏర్పాటు చేసిన సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్లు ఎన్జే రావు, వివిఎన్ మూర్తిలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గొల్ల విజయ రత్నం, కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు, కాకినాడ డిపో మేనేజర్ ఎంయువి మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కే ప్రభాకర్ రావు, డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్కేయం భాష, పిఆర్వో సిహెచ్ వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చెంతకు 370 అర్జీలు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జనవరి 20: – ప్రతీవారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో వీవీవీఎస్ లక్ష్మణరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 370 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరానికి కృషి చేయాలన్నారు.వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి...

**- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాల.**
**- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ.**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం.**
**- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి.**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు...



గార్ల,నిజం న్యూస్ జనవరి 20:– ప్రభుత్వ నిషేధిత పేకాట ఆడుతున్నగార్లమండలం లోని బుద్ధారం తండా సమీపంలోని ఫ్లైఓవర్ వంతెన క్రింద పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నట్లు గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష తెలిపారు. పోలీస్ టీం పెట్రోలింగ్ చేస్తుండగా, అందిన సమాచారం మేరకు, వెంటనే ఫాలో అప్ అయ్యి గుగులోతు రమేష్, బానోతు పాండు కుమార్, భూక్యా సంతులాల్, వాంకుడోతు సురేష్, వాంకుడోతు సురేందర్, వాంకుడోతు సంతోష్ పేకాట ఆడుతున్న వారిని స్పాట్లో పట్టుకోవడం జరిగింది. వీరి నుంచి ఆరు వేల 360 రూపాయల నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రియాజ్ పాషా తెలిపారు.

# హెడ్మాస్టర్ రాములు పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి



తొర్రూర్ జనవరి20(నిజం న్యూస్) గత నెల డిసెంబర్ 23న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జడ్.పి.హెచ్.ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు రాములు పై కొంతమంది దుండగులు భౌతిక దాడికి పాల్పడడం హేయనీయమని ప్రభుత్వము జోక్యం చేసుకొని దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలని జెడ్ పి హెచ్ ఎస్ అమ్మాపురం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరన్న మరియు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నాగమల్లయ్య లు అన్నారు పాఠశాలలో భోజన విరామ సమయంలో దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు అందరూ నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, రజాబేగం, సరిత ,సారయ్య ,సునీత రాణి ,లక్ష్మయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య**



తొర్రూరు జనవరి 20(నిజం చెప్పుతాం)పేదలకు ప్రతి ఒక్కరూ అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య కోరారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన నడిగడ్డ లక్ష్మణ్ ఇటీవల మృతి చెందారు. గత 30 సంవత్సరాలుగా ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ వారి కుమార్తె ఉమా కు సోమవారం 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పెదగాని సోమయ్య మాట్లాడుతూ తాము రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి పేదలను అన్ని విధాలుగా అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పేదలను గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు జంజీరాల మనోహర్, అలువాల సోమయ్య, స్థానికులు ముత్తయ్య,రవి ,సంపత్, అనిల్, శ్రీను, సదానందం,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి.**
**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి వినతి పత్రం.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (నిజం న్యూస్)కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ కుల మతాంతర వివాహితుల సంక్షేమ సంఘం కె వి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ సోమవారం ఆర్డిఓ శ్రీమతి కే. కృష్ణవేణి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కులాంతర, మతాంతర వివాహం చేసుకున్న అర్హులైన దంపతులకు ఇందిరమ్మ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని గ్రామ సభలలో మున్సిపల్ వార్డు సమావేశాలలో ప్రత్యేకంగా అధికారుల ద్వారా గుర్తించి వీరి అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా పాలనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేసుకున్న వారి పట్ల పారదర్శకంగా అవకాశం కల్పించి వీరి సామాజిక ఆర్థికఅభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కె వి ఎస్ ఎస్, జిల్లా అధ్యక్షులు రాగం రాంబాబు, చీపిరి యాకయ్య, పేరం సుభాష్, భార్గవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్**




తొర్రూర్ జనవరి 20(నిజం చెప్పుతాం).సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సోమవారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలు పోస్టర్ల ఆవిష్కరించారు. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11 సంవత్సరాలు గా దేశంలో స్వార్థ రాజకీయాలు చేస్తుంది దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేకుండా పోతుందని దేశంలో ఇల్లు లేకుండా కనీసం పూట గడవని పరిస్థితిలో ప్రజలు జీవిస్తున్నారు అని పట్టించుకోకుండా ప్రధానమంత్రి కేవలం అధికారం కోసమే తాతాలాడుతున్నారని దీనికి ఉదాహరణగా బిజెపి మతోన్మాద మణిపూర్ ఘటన చెప్పుకోవచ్చని చెప్పారు ఇటువంటి వాటిని మనం తిప్పి వి కొట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి రాబోయే కాలంలో బిజెపికి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకోబ్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, డొనక దుర్గయ్య, బోర స్వామి, వెంకట్ రెడ్డి, నాగరాజు వెంకన్న శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**- జిల్లా ఇంటర్ విద్య అధికారి సిహెచ్, మదార్ గౌడ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 20, (నిజం న్యూస్) విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి, మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచి, మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, మహబూబాబాద్ జనవరి 2, 2025 నుండి మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం అనగా తేదీ 20– 1– 2025న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన గుగులోత్ శంకర్ నాయక్ హైదరాబాద్ వారి నాన్న జ్ఞాపకార్థం పేరిట తన సొంత ఖర్చుతో భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. గుగులోత్ శంకర్ నాయక్ కి మహబూబాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి సిహెచ్ మదార్ గౌడ్ ,కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డిపి గణేష్, ఏటీఎం ఓ నయీమ్ పాషా, మధ్యాహ్న భోజన నిర్వహణ కన్వీనర్ రమేష్ కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు శంకర్ నాయక్ కి కళాశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇలాంటి దాతల వల్ల భవిష్యత్తులో కళాశాల అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని గౌరవ జిల్లా విద్యాధికారి కొనియాడారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తిచేయాలి





**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 20 నిజం న్యూస్ మరిపెడ మునిసిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులు , ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ మరిపెడ మునిసిపల్ కేంద్రంలో పర్యటించి మునిసిపల్ కేంద్రంలో వివిధ వార్డులలో చేపట్టే వివిధ సివిల్ పనులకు సంబందించి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలోని కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించి పనులను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎమ్మార్వో సైదులు మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# దైద వెంకన్నను సన్మానించిన చైర్మన్.వైస్ చైర్మన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 20,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరానగర్ కాలానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు. హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను మున్సిపాల్ చైర్మన్.పాల్వాయి రామోహన్ రెడ్డి. వైస్ చైర్మన్ మార్నేనివెంకన్న.మదారబోయిన యకన్న.పద్మం ప్రవీణ్ నులు ఘనంగా శాలువ.మెమోంటతో సన్మానించారు. ఈ సందర్భముగా చైర్మన్ రామోహన్ రెడ్డి మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ కోసం గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం రాబోయే భావితరాల కోసం కొన్ని లక్షల మొక్కలు నాటి వాటిని రక్షించుకుంటూ నేడు వాటిని వృక్షాలు చేశాడని తెలిపారు. నేటి యువతి.యువకులు ఈ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరు కూడా మొక్కలు నాటాలాని అన్నారు. సమాజ సేవాలో యువత కృషి ఉండాలని పిలుపునించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ శిక్ష

గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 20 సోమవారం (నిజం చెబుతా)గోపాల్పేట మండల కేంద్రంలో ఈరోజు పోలీసు శాఖ వారు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేయగా ఇద్దరికీ నేరం రుజువైన కారణంగా శిక్ష వేయడం జరిగింది1.చింతకాయల మౌలాలి తండ్రి పేరు గాలెన్న వయసు 42 సంవత్సరాలు కులం మాదిగ గ్రామం యెదుట్ల,2.బంకల వెంకటేష్ తండ్రి పేరు కొములయ్య నివాసం కేశంపేట గ్రామం రేవల్లి మండలం అను ఇద్దరు గోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో తాగి బైకు నడుపుతుండగా పోలీసు వారు పట్టుబడి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా మెజిస్ట్రేట్ గారు ఒకరికి మూడు రోజులు మరొకరికి ఆరు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.

## కుంభమేళాకు బయలు దేరిన కల్వకుర్తి వాసులు..




కల్వకుర్తి జనవరి 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు కల్వకుర్తి పట్టణానికి చెందిన అరెకటిక కుటుంబ సభ్యులు బయలుదేరారు. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభ మేళాలకు కల్వకుర్తి వాసులు బయలు దేరారు.హిందూ యాత్రికులు గంగా నది వద్దకు చేరుకొని చేసే వేడుకయే కుంభ మేళా. సూర్యుడు, బృహస్పతి (జూపిటర్) గ్రహం యొక్క స్థానాల ఆధారంగా ఈ వేడుక జరుపుకోవడం జరుగుతుంది. సూర్యుడు, బృహస్పతి సింహ రాశిలో ఉన్నప్పుడు ఈ కుంభ మేళాను నాసిక్ లోని త్రయంబకేశ్వర్ లోను, సూర్యుడు మేష రాశిలో ఉన్నప్పుడు హరిద్వార్ లోను, బృహస్పతి వృషభ రాశిలో, సూర్యుడు మకర రాశిలో ఉన్నప్పుడు కుంభ మేళాను ప్రయాగ లోను, బృహస్పతి, సూర్యుడు వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు ఉజ్జయినిలోను నిర్వహించడం జరుగుతుంది.మహా కుంభమేళా బయలుదేరిన ఆరెకటిగా సోదరి సోదరీమణులు సోమాజీ, రమణ, శీను,అల్లాజీ, శంకర్,రామచంద్ర జి, నర్సోజి తదితరులు పాల్గొన్నారు.

## పాల దిగుబడి పెంపు లో తగిన మెలుకువలు పాటించాలి

### - విజయ డైరీ మేనేజర్ డేవిడ్ రాజు





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి జనవరి 20(నిజం చెపుతాం )పాడి రైతులు తమ పాడి పశువులలో అధిక పాల ఉత్పత్తికి అదనపు మేత ధాణా ఖణిజ లవ మిశ్రమాలు వాడాలని నారాయణ ఖేడ్ విజయడైరీ మేనేజర్ డేవిడ్ రాజు అన్నారు. సోమవారం నాడు జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ మరియు విజయడైరీ సంయుక్తంగా మనూర్ మండలం శేల్గిరా గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిభిరం మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు ఈ సందర్బంగా పాడి రైతులకు పాల ణాన్యత గురుంచి అవగాహనా కల్పించారు. మరియు మండల పశు వైద్యులు డా నేతాజీ పాడి పశువుల లేగ దూడల పోషణ వ్యాధినివారణ టీకాల గురుంచి తెలియజేశారు ఈ సందర్బంగా పశువులకు గర్బస్త పరీక్షలు సాధారణ చికిత్సలు నిర్వహించి తగిన మందులను అందజేశారు మరియు గ్రామంలో ఉత్తమ పాల దిగుబడి వచ్చే 20 మంది రైతులకు ప్రోత్సహక బహుమతులు అందజేసారు.ఈ శిభిరంలో 13 పశువులకు గర్బస్త పరీక్షలు. 18 పశువులకు సాధారణ చికిత్సలు 3 పశు వుల కు గర్బదారణ టీకాలు 32 దూడలకు నట్టలనివారణ మందులు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా నేతాజీ విజయడైరీ మేనేజర్ డేవిడ్ రాజు సూపర్ వైజర్లు గం.గా రెడ్డి. సంగారెడ్డి. ప్రకాష్ గోపాల మిత్ర సూపర్ తుక్కారెడ్డి. ఓ ఏస్ సంగప్ప.శెంకర్. గోపాల మిత్రలు. సంతోష్. నాగ్ గౌండ. శివరాజ్. గ్రామ పెద్దలు. పాడి రైతులు పాల్గొన్నారు.

## కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి...




నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 20 (నిజం న్యూస్)ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిలు ఇచ్చిన హామీ మేరకు కోటకొండను మండలం గా ప్రకటించాలని వారు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుఎం. కృష్ణ అన్నారు.అన్ని అర్హతలు కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని రెండవ రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలోసిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ నాయకుడు చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. 2వ రోజు ధర్నాకు సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలోగల నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామం కోటకొండ గ్రామమని అన్నారు. కోటకొండ గ్రామం 15-20 గ్రామాలకు కేంద్ర బిందుగా ఉందన్నారు. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన రాజకీయ పార్టీలు, వాటి మధ్య ఘర్షణ, ఐక్యతతో ఎంతో చైతన్యవంతమైన గ్రామం అని ఒక మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు కలిగిన గ్రామం అన్నారు.మండల సాధన ఉద్యమంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం కూడా ఉందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందరూ దీక్షలోనూ పాల్గొన్నారని గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచార బహిరంగ సభలో కోటకొండ ను మండల కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారన్నారు.155 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేశామన్నారు. కోటకొండ తో పాటు గార్లపహాడ్, కాన్ కుర్తి లను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. కోటకొండ మండల ఏర్పాటుకు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా మద్దతుగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము , డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ , జిల్లా నాయకులు సలీం , యాదగిరి , రాము , విజయలక్ష్మి , కాళేశ్వర్ తదితరులు మాట్లాడారు. పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ ,డివిజన్ నాయకులు ప్రశాంత్, వెంకట రాములు , నరసింహ , ఏ నరసింహ, నారాయణ , అంజి, సాయికుమార్ , సౌజన్య , అంబాదాస్ , తిరుమలేష్ తోపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ 2025 అవార్డు అందుకున్న బోమ్మకల్ గ్రామ వాసి గాలిపేల్లి కుమార్



కరీంనగర్ జనవరి 20(నిజం చెపుతాం )కరీంనగర్ జిల్లా మండలం, బొమ్మకల్ గ్రామానికి చెందిన సమాజ సేవకులు గాలిపేల్లి కుమార్ రక్త దానం, అన్న దానం సమాజానికి చేస్తున్న సేవలు గుర్తించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి ఐదవ వార్షికోత్సవం సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా తేదీ: 20-01 -2025 సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లోని ఆడిటోరియంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ .వి .శ్రీనివాస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలుడాక్టర్ ఎస్ .సరోజనమ్మ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా గాలిపేల్లి కుమార్ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలకు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిమాకు సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ 2025 అవార్డును ప్రధానం చేశారు. నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు దీనికి ముఖ్యంగా నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న రక్త దాతలకు ప్రతి ఒక్కరికి అలానే సోషల్ మీడియా అన్నలకు, మిత్రులకు నన్ను కన్న తల్లిదండ్రులకి ఈ అవార్డుని అంకితం ఇస్తున్నాను .

## పలు సీసీ రోడ్లకు రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన





శేరిలింగంపల్లి, జనవరీ 20 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 98 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..శిల్పా గార్డెన్స్, క్రాంతివనం మరియు ఎన్ కే ఆర్ ఫ్రైడ్ కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, సయ్యద్ నయీమ్, కుటుంబరావు, రవికిరణ్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామ్ కిషోర్ యాదవ్, హరి, రామలింగేశ్వర రావు, సందీప్, సురేష్ బాబు, క్రాంతివనం అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింహా రెడ్డి, మర్రి రెడ్డి, తిప్పన, ప్రకాష్ రెడ్డి, వివన్ రెడ్డి, రాజశేఖర్, దీపక్ మరియు శ్రీనివాస్, మల్లేష్, విజయ్, పవన్, ఫకృద్దీన్, తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కన్వర్షన్ చేయాలని ఆర్టీజన్ కార్మికుల రిలే నిరహార దీక్ష




నారాయణపేట జిల్లా ప్రతినిధి జనవరి 20 ( నిజం న్యూస్)విద్యుత్ శాఖ లో విధులు నిర్వహిస్తున్న ఆర్టీజన్ కార్మికుల ను ప్రభుత్వం కన్వర్షన్ చేయాలన్న డిమాండ్ తో టీవీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష సోమవారం నారాయణపేట ఎస్.ఈ. కార్యాలయం దగ్గర నిర్వహించారు. తమను ప్రభుత్వం విద్యార్హత ను బట్టి పదోన్నతులు కల్పించాలని ఈ సందర్భంగా అర్టీజన్ నాయకులు నినాదాలు చేశారు. ఇంకా నాలుగు రోజుల పాటు ఈ నిరాహార దీక్షలు కోనసాగుతాయని సురేష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమానికి రమేష్, రాఘవేందర్ గౌడ్, సురేష్ కుమార్ , దిల్దార్ , మక్బూల్ , బిమ్సప్ప, రమేష్ గౌడు, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజి , ఆంజనేయులు, మిగతా అందరు ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి రిలే నిరాహార దీక్షను విజయవంతం చేశారు.

## ఆ భూములకు రైతు భరోసా ఇవ్వాలి

### - కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కు వినతి..



మాడ్గుల జనవరి 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో రిజర్వాయర్ లో భూములు కోల్పోయే రైతులకు రైతు భరోసా నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు.ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అందజేసిన వినతిపత్రంలో రైతుల భూములకు ఎలాంటి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వకుండా ముందస్తుగా రైతు భరోసా నిలిపివేయడం రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే కు వివరించి చెప్పగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి చరవాణిలో రైతులకు గతంలో మాదిరిగా రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలెక్టర్ కు చరవాణిలో సూచించినట్టు నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల శ్రీనివాస్,గుండె వెంకటేష్ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం



### - కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 20 ఫరూఖ్ నగర్ మండలం దేవుని పల్లి గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కలియుగ వైకుంఠధాముని ప్రతిరూపమైన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, ఆ భగవంతుని దయవలన నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తమ పూర్వజన్మ సుకృతమని, ప్రజలందరూ ఆ దేవుని కరుణాకటాక్షాల వలన చల్లగా ఉండాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ తులతూగాలని కళ్యాణోత్సవంలో ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ, అర్చక పురోహితులు, దేవునిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువులో బోరు మోటర్ ప్రారంభం



మాడ్గుల జనవరి 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన బోరు మోటర్ ను గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలతో కలిసి సోమవారం ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.అదే విధంగా దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పారు.గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచిన టీముకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి వెంకట్ రెడ్డి సమకూర్చిన 7016 రూపాయలను కిషన్ రెడ్డి చేతులమీదుగా క్రీడాకారులకు అందజేసినట్టు బోదాస్ వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ బాబా, తిరుపతి రెడ్డి,వడ్డేపల్లి నవీన్ గౌడ్,జంగయ్య,నరేందర్,ఈశ్వర్, వెంకటయ్య,అచ్చయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత జిల్లా ఇన్ చార్జి గా కందిబండ వాసంతి..



నేరేడుచర్ల జనవరి, 20 ( నిజం చెపుతాం న్యూస్): వాసవి మాత పారాయణం జిల్లా ఇన్ చార్జి గా నేరేడుచర్లకు చెందిన ఆర్యవైశ్య మహిళా సంఘం నాయకురాలు కందిబండ వాసంతి నియామక కాగా మండలంలోని సోమప్ప దేవాలయంలో జరిగిన జిల్లా క్యాబినెట్ ప్రమాణస్వీకారోత్సవంలో ప్రమాణ స్వీకారం చేశారు, వాసంతి 2018 సంవత్సరంలో నేరేడుచర్ల వనిత క్లబ్ అధ్యక్షురాలిగా, 2019 సంవత్సరంలో జోన్ చైర్మన్ గా, 2020 నుండి 2023 సంవత్సరంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా పని చేశారు, ఉత్తమ ప్రెసిడెంట్ గా, ఉత్తమ జోన్ చైర్మన్ గా అవార్డులనుఅందుకున్నారుప్రస్తుతం ఆర్యవైశ్య మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు, వాసవి వనితా క్లబ్బుల కి ఆర్యవైశ్య మహిళా సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి వాసవి మాత పారాయణం డిస్టిక్ ఇన్చార్జిగా నియమించగా ప్రమాణ స్వీకారం చేశారు,

# మాజీ జెడ్పిటిసి వీరప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలు



తుంగతుర్తి ప్రతినిధి జనవరి 20 నిజం చెపుతాంబిఆర్ఎస్ జిల్లా నాయకులు, జాజిరెడ్డిగూడెం మాజీ జెడ్పిటిసి సభ్యులు దావుల వీర ప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం అర్వపల్లి మండల కేంద్రంలోని తన నివాసం వద్ద అభిమానుల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేసి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాపా వెంకటేశ్వర్ రావు, భైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేష్, గోసుల విజయ్ కుమార్, సంపత్ కిరణ్,దుబ్బాక ఎల్లంరాజు, పులిచెర్ల ప్రభు, ధావుల గోపాల్, లింగయ్య, దాసరి ఉషయ్య, కేలోతు రవీందర్ నాయక్,సోనబోయిన వెంకన్న,అంకిరెడ్డి సందీప్, భైరబోయిన వెంకన్న, అంకిరెడ్డి వెంకన్న, కడారి రాంబాబు, నరేష్ వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# 13వ వార్డులోడ్రైనేజీ నిర్మాణం చేయాలని



**- మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన.**
**- బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి.**

నేరేడుచర్ల జనవరి, 20 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల పట్టణ భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో జాన్ పహాడ్ రోడ్ లో 13వ వార్డు నందు గల పూలతోట ఏరియా లోని జూలూరి అశోక్ వీదిలో డ్రైనేజీ కాలువ లేకపోవడంతో ఇళ్ళ నుండి వచ్చే మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కావడంతో పాటు పాదాచారులు, వాహనదారులు జారి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే కొత్త డ్రైనేజీ కట్టించి ఈ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్ , ఉరిమళ్ళ రామమూర్తి , కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కాలం నాగయ్య , ఏమిరెడ్డి శంకర్ రెడ్డి ,దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల రియల్ ఎస్టేట్ యూనియన్ ఏకగ్రీవ ఎంపిక

**- అధ్యక్షులుగా రమావత్ పాండు నాయక్ .**



నేరేడుచర్ల జనవరి, 20 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండల పట్టణంలో నూతన రియల్ ఎస్టేట్ యూనియన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది సోమవారం ఉదయం 12 గంటలకు నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగినది .అధ్యక్షులుగా రమావత్ పాండు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొణతం సత్యనారాయణరెడ్డి , గౌరవ సలహాదారులుగా నాగండ్ల శ్రీధర్ ,ఉపాధ్యక్షులుగా కొణతం చిన్న లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బానోతు నాగు నాయక్, కార్యదర్శి మెండె జానయ్య, ప్రచార కార్యదర్శి పాల్వాయి నాగయ్య , ట్రెజరరీ మహమ్మద్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా కోచర్ల కుమార్, నట్టే సైదయ్య, పొనుగోటి జంగారావు, దేవులపల్లి శంకరాచారి, ఇంజమూరి చందు, మలిగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మలిగిరెడ్డి సైదిరెడ్డి, సిరికొండ ప్రేమ్ కుమార్, మల్లికంటి సత్యనారాయణ, కమిటీ ఎంపిక రియల్ ఎస్టేట్ కమిటీ సభ్యులందరి ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎంపిక చేయటంజరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీకి రియల్ ఎస్టేట్ కమిటీ సభ్యులందరూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ఎన్నిక

**- రాజీవ్ గాంధీ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్.**



నేరేడుచర్ల జనవరి, 20( నిజం చెపుతాం న్యూస్): రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కొత్త కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా సయ్యద్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు నన్నే పంగ శీను, ప్రధాన కార్యదర్శి ఒగ్గు సైదులు, కుర్రి వెంకన్న కార్యదర్శి, కోశాధికారి య డవల్లి సందీప్, కార్యవర్గ సభ్యులు రాంబాబు, తుమ్మ కొమ్ము సైదులు మట్టయ్య, కామాల నాగేష్, సురేష్, ఎన్నుకోవడం జరిగింది. ఇట్టిఎన్నికకు రాజీవ్ గాంధీ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ హాజరై విజయవంతం చేయడం జరిగింది.

# ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

హుజూర్ నగర్ జనవరి 20 నిజం చెపుతాం న్యూస్ 50 కేజీల బియ్యం మరియు 2వేల నగదు పంపిణీ హుజూర్ నగర్ పట్టణ పరిధిలోనీ చైతన్య కాలనిలో అద్దె గదిలో జీవిస్తున్న కాసార్ల సత్యనారాయణ వృత్తి రీత్యా ఆటో కార్మికుడు రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితిలో జీవితం కొనసాగిస్తున్న తనకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్నా వైస్ చైర్మన్ సంపత్ రేడ్డి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా సత్యనారాయణ కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు 2వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. ఆపదలో ఆదుకోవడం, సాటి మనిషికి సాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి అడుగు జాడల్లో మేము నడుస్తూ చేయుతనందిస్తున్నామని, ఈదే విదంగా ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చెయ్యడానికి ముందుకు రావాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, పారా సాయి, దగ్గుపాటి బాబురావ్, రెడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు, పగిడి నాగేంద్రబాబు, వుండేటి కిషోర్, నాగన్న, నవీన్, , ఇంజమురి జయంత్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ .వి .సుబ్బారావు..**



పాలకవీడు జనవరి ,20 ( నిజం చెపుతాం న్యూస్):పాలకవీడు మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు అధికారులను కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు. వివిధ గ్రామ శాఖల నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా.రేషన్ కార్డుల అర్హుల ఎంపికపై ఎంపీడీవో లక్ష్మితో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ. తప్పుడు ప్రచారం నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలందరకి అందే విధంగా రాష్ట్ర భారీ నీటిపారుదల ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో ఎలాంటి అపోహలు వద్దని ప్రస్తుతం జరుగుతున్న సర్వే తో పాటు రేపు జరగబోయే గ్రామ సభల్లో అర్హులను కూడా గుర్తించి వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా భూమిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 12000 అందించే విధంగా ఉపాధి హామీ పని దినాల ఆధారంగా ఎంపిక చేస్తున్న ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించి ఇంకా అర్హులైన పేదలందర్నీ గుర్తించే విధంగా అధికారులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. గ్రామస్థాయిలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని గ్రామ సభల్లో చర్చించి అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకవీడు మాజీ ఎంపీటీసీ మీసాల ఉపేందర్ నీమానాయక్ శ్రీకాంత్ శేషు మాజీ సర్పంచ్ బూచిపల్లి వెంకట్ రెడ్డి. మునగాల భాస్కర్ రెడ్డి.ముండ్ల నాగేష్. యతం శ్రీను.

# కోదాడ పట్టణ షీటీం అవగాహన సదస్సు





కోదాడ రూరల్ న్యూస్ జనవరి 20( నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ పరిధిలో స్థానిక కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కోడాడ పట్టణ షీటీం పోలీసు సిబ్బంది విద్యార్థులకు వర్తమాన సమాజంలో, సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.హదస రాణి అధ్యక్షతన జరిగినసమావేశంలో కోదాడ పట్టణ సి.ఐ టి.రాములు మాట్లాడుతూ మహిళలకు రక్షణ అవసరమని షీ టీమ్స్ సహకారం మహిళలకు ఉంటుందనియువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కోదాడ పట్టణ ఎస్.ఐ లింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని చదువుకున్న కళాశాలకు మంచిపేరు తేవాలన్నారు .ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి షీటీమ్ ఎ.ఎస్. ఐ కృష్ణమూర్తి, మహిళ పోలీసు సాయిజ్యోతి ప్రసంగించారు. అదేవిధంగా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.చందా అప్పారావు, ఛైల్డ్ ప్రోటక్షన్ ఆఫీసర్ మీరా మాట్లాడారు.ఈ కార్య క్రమంలో మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీలత, ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఎన్. నిర్మల కుమారి, వెంకటేశ్వర రెడ్డి మరియు అధ్యాపకులు నాగిరెడ్డి, సైదులు, రఫీ, రాజు, సైదమ్మ ,సుమలత, శ్రీలక్ష్మి ,విజాకర్, విద్యార్థులు పాల్గోన్నారు.

# సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**- నిజమైన నిరుపేదలను గుర్తించాలి**
**- అర్హుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటాం**
**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్**




జనవరి 20 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి జులూరుపాడు మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభల్లో నిజమైన అర్హుల ఎంపిక జరగకుంటే గ్రామ సభలను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ హెచ్చరించారు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఇండ్లు పథకాలలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల సమక్షంలో ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామసభలు ద్వారా అర్హుల జాబితా ఎంపిక చేయనున్నట్లు ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు ప్రభుత్వ పథకాలు నిజమైన అర్హులకే దక్కాలని,అటుగా ప్రత్యేక అధికారులు,ఇందిరమ్మ కమిటీలు కృషి చేయాలని కోరారు గ్రామ సభలలో నిష్పక్షపాతంగా,పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలే తప్ప,గ్రామ కాంగ్రెస్ ఏజెంట్ల లా వ్యవహరించకూడదని హితవు పలికారు అధికార యంత్రాంగం నిజమైన నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని లేనిపక్షంలో గ్రామ సభలను అడ్డుకుంటామని హెచ్చరించారు,అనంతరం స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా, సిపిఐ నాయకులు,ఎల్లంకి మధు,ఎస్.కె చాంద్ పాషా,గుడిమెట్ల సీతయ్య, యాస రోశయ్య,సోబ్బని సూర్యం చెరుకుమల్ల రాజేశ్వరరావు,చిమట ముత్తయ్య పొన్నెకంటి వెంకటేశ్వర్లు,వల్ల మల్ల సామేలు హలవత్ బద్రు బడుగు వీరస్వామి,పాలెపు ప్రభాకర్,పత్తిపాటి మహేష్, కొండా హనుమంతరావు, చెరుకుమల్ల రామకృష్ణ,ఎల్లంకి శ్రీను,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు అప్లికేషన్లు




కోదాడ రూరల్ న్యూస్ జనవరి 20 ( నిజం చెపుతాం )కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం.జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ శాంతి కుమారి. అప్లికేషన్లకు సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ విడుదల గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరణ ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేసిన సీఎస్.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



భద్రాచలం జనవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం.ప్రజలు,విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కలిగి ఉండాలని భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం అసిస్టెంట్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు. ఎస్ఐవిజయలక్ష్మి తమ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి ,మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, బైక్ పైన స్టంట్ లువంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని టౌన్ ఎస్ ఐ విజయలక్ష్మి సూచించారు. విద్యార్థినులు సెల్ ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు సమాచారాన్ని ఎంత వరకు మాధ్యమాల్లో షేర్ చెయ్యాలి లిమిటేషన్స్ గురించి, డిజిటల్ అరెస్టు గురించి వివరించారు, ఈ కార్యక్రమం లో ఎస్ఐ విజయలక్ష్మి మరియు సిబ్బందితో పాటుగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి



**- ఎం. బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్**
**- సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతి పత్రం**

భద్రాచలం జనవరి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ,ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతుంది...

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగయ్య యాదవ్.**

**- నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**

నేరేడుచర్లజనవరి,20 (నిజం చెపుతాం న్యూస్):దేశానికి అన్నంపెట్టి రైతులను మోసం చేసి, మాయ మాటలతో పబ్బం గడువుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రాన్ని పాలిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అని మాజీ రాజ్యసభ సభ్యుడు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. సోమవారం నేరేడుచర్ల బీఆర్ఎ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ సమన్వయ వర్త ఒంటెద్దు నల్బంహారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిన మాయ మాటలను నమ్మిన ప్రజలు ఓట్లు వేసి గోసపడుతున్నారని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక డ్రైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. . తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు ఎరువులు కోసం చెప్పులు క్యూలో పెట్టిన సంఘటనలు తిరిగి కాంగ్రెస్ పాలనలో పునరావృతం అవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న, ప్రతి పక్షంలో ఉన్న ఎప్పుడూ ప్రజాబిక్షమే అన్నారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా ఇంత వరకు అధికారులతో ఒక్కసారి కూడి రివ్యూ మీటింగ్ పెట్టలేదని విమర్శించారు. హుజూర్నగర్ ఎమ్మెల్యే ఉత్తమక్కుమార్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడ సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం తీసుకపోయారని అన్నారు. ఢిల్లీ వేదికగా రుణమాఫీపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తూతు మంత్రంగా రుణమాఫీ చేసి మొత్తం అయిపోయిందని చేతులు దులుపుకున్నారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో 80లక్షలకు పైగా సభ్యులు ఉన్నారని, నిరంతరం ప్రజా సమస్యలపైన అదినేత కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి ల నాయకత్వంలో పోరాడుతామని అన్నారు.

**- రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుంది**



**నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నల్పంహారెడ్డి..**

రాష్ట్రంలో ప్రజాపాలన అని కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పులు చెప్పుకుంటుందని, కాని ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని బీఅర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు. నియోజకరన్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో వరంగల్ లో నిర్వహించిన రైతు సదస్సులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని రైతు డిక్లరేషన్ చేసి 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. 22 లక్షల మంది రైతులుకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయడంలేదని విమర్శించారు. 18 నెలల కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూంటే సీఎం మాత్రం సింగపూర్లో జల్సా చేస్తున్నాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వృదా అని చెప్పుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు రంగనాయక సాగర్ నుంచి 52 వేల ఎకరాలకు మంత్రి కొండాసురేఖ సాగు నీరు ఎలా విడుదల చేసిందని ప్రశ్నించారు. మేడిగడ్డ ప్రాజెక్టులో వద్ద నీటిని తీసి వేసి పిల్లర్ల వద్దనే గత రెండు నెలల నుంది అక్రమ ఇసుక రవాణా చేసి రూ. 1800 కోట్లు సంపాదించారని, కేవలం రూ. 200 కోట్లు వెచ్చించి పిల్లర్లు నిర్మించలేకపోయారని విమర్శించారు. ఇప్పటికే 33 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చాడని, . వాటిని అందించడం కోసం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. ఈసమావేశంలో నేరేడుచర్ల, పాలకనీడు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ఆరిబండి సురేశ్ బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, –డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీదర్, కడియం వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటీసే కొప్పుల సైదిరెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, నాయకులు పిది రెడ్డి, వైఎటర్, రాపోలు నవీన్ కుమార్, ఇంజమూరి రాజేష్ అనంతు శ్రీనివాస్, సుదర్శన్, హుస్సేన్, బొడ్డుపల్లి సుందరయ్య, మర్రు శ్రీనివాస్, లకుమల్ల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు రాందాస్ నాయక్



జనవరి 20 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిమున్సిపల్ కార్యాలయం–వైరావైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మున్సిపాలిటీ 25 వ సాధారణ సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మున్సిపాలిటీ పరిధిలోని సంబంధిత తీర్మానాలను ఎమ్మెల్యే,చైర్మన్,వైస్ ఛైర్మన్ మరియు పాలకమండలి కౌన్సిలర్స్, కమిషనర్,సంబంధిత అధికారులు సమక్షంలో ప్రవేశ పెట్టడం జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు పై హర్షం



**- జిఎం దుర్గం రామచందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులు.**

**- పినపాక నియోజకవర్గం కన్వీనర్ పున్నం బిక్షపతి,**

**- మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంభారతీయ జనతా పార్టీ నాయకులు మణుగూరు సింగరేణి జిఎం దుర్గం రామచందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలోఅంబేద్కర్ కూడలి నందు ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసుకోవడానికి వీలులేకుండా ఉండేదని అందుకు మెట్లు ఏర్పాటు విషయమై మణుగూరు సింగరేణి జిఎం ను కలిసి అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయవలసినదిగా వినతి పత్రం ఇవ్వగా వెంటనే పనులు జరిపించినందుకు జిఎం ను కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపామన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పినపాక నియోజకవర్గం కన్వీనర్ పున్నం బిక్షపతి,మణుగూరు పట్టణ మాజీ అధ్యక్షులు లింగంపల్లి రమేష్. మణుగూరు పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి బీర రమేష్,నాయకులు కిషోర్ బాబు,బిజెపి నాయకులు కట్ట నారాయణమూర్తి. అంకం పావని తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ కుసుమహరనాథ 80వ ఆనంద మేలోత్సవం




ఇల్లందు జనవరి 20 (నిజాం న్యూస్ )ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ధారా రమేష్కుసుమహరనాథ 80వ ఆనంద మేళోత్సవంలో భాగంగా మూడో రోజు ఉదయం నుండి కుసుమహరనాధులకు ప్రత్యేక పూజాలు మహిళా సోదరీమణుల చేత కుంకుమ పూజలు సంకీర్తనలు వివిధ పూజ కార్యక్రమాలు కమిటీ వారు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా నేడు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్ ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కమిటీ వారు స్వామివారి తీర్థ ప్రసాదలను అందించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ శ్రీ కుసుమహరనాథ ఆనందమేలోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని ఈ ఉత్సవాల ద్వారా ప్రజల యందు భక్తి భావన మరియు ఐక్యత పెంపొందుతుందని పేర్కొంటూ నిర్వాహకులకు అభినందించారు అతి త్వరలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని నిర్మించబోతున్నామని తెలిపారు అంతేకాకుండా జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చిన వారికి నా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు పేద ఆర్యవైశ్యులకు విద్య వైద్య పరంగా ఆర్థిక సాయం అదిస్తానన్నారు ఈ కార్యక్రమంలోఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు అర్వపల్లి రాధాకృష్ణ నరేంద్రుల అను మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్ గందె సురేష్ గోరంట్ల విజయకుమార్ సైఫా రాజశేఖర్ తల్లాడ సాయి పుల్లూరు సతీష్ నాగేశ్వరరావు మేడ రాకేష్ తాటిపల్లి సుబ్బారావువాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ సత్య ఒదర్ నాగరాజు లక్ష్మణరావు ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు

# బుగ్గ,ఖమ్మం తోగు, బుడుగుల, రాయన్నపేట రోడ్లు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

**- ఐటీడీఏ పీవో బి రాహుల్ కి వినతి పత్రం అందజేసిన ఆదివాసీలు**

**- ఐ.ఎఫ్.టి.యు నాయకులు యస్ డి నాసర్ పాషా**

**- సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పినపాక నియోజకవర్గం పరిధిలోని గిరిజన,ఆదివాసి గ్రామాల మౌలిక సదుపాయాలు బుగ్గ,ఖమ్మం తోగు, బుడుగుల, రాయన్నపేట రోడ్లు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి.ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో భద్రాచలంఐటీడీఏ పీవో బి రాహుల్ కి వినతి పత్రం అందజేసిన ఆదివాసీలు పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం, పినపాక మండలాల లో పలు గిరిజన, ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలైన రహదార్లు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రత్యేకించి బుగ్గ ఖమ్మం తోగు, బుడుగుల, రాయనపేట రోడ్ల అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ లో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి బి రాహుల్ కి మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఆదివాసీలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు నాయకులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు అశ్వాపురం పినపాక మండలాల పరిధిలో అనేక గిరిజన గ్రామాలు ఆదివాసి పల్లెలు సరైన రహదారులు లేక వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందితో విద్యుత్ సౌకర్యం లేక ఆదివాసీలు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారన్నారు, ప్రత్యేకించి బుగ్గ ఖమ్మం తోగు బుడుగుల, గిరిజన గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక విద్య వైద్యం ఏ పనైనా మణుగూరుతో రాకపోకలు ముడిపడి ఉంటాయని ఆ గ్రామాల ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. అదేవిధంగా మణుగూరు రైల్వే స్టేషన్ రాయనపేటకు ఐటీడీఏ చొరవతో డబ్బాయి ఐదు లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో రహదారి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ ఇంకా రోడ్డు పనులు ప్రారంభం కాలేదు అన్నారు సత్వరమే ప్రారంభించాలని ఐటిడిఏ పిఓ ని కోరారు. అలాగే మణుగూరు మండల పరిధిలోని రేగుల గండి, సర్వాయి గుంపు, పెద్దిపల్లి , బుడుగుల, మల్లెతోగు, విప్పలగుంపు,అశ్వాపురం మండల పరిధిలోని అశ్వాపురం గుంపు, రాయనపేట, కుమ్మరి గుంపు, మనుబోతుల గూడెం, పినపాక మండల పరిధిలోని ఎర్రగోడు, పిట్టతోగు, అంగూరు గూడెం, టేకులగూడెం, చింతలపాడు, కొత్త గుంపు, మామిళ్ళ గుంపు, కృష్ణ సాగర్ గుంపు తదితర వలస గొత్తి కోయల గ్రామాల మౌలిక సదుపాయాలైన రహదారి సౌకర్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పనకు ఐటీడీఏ ద్వారా తగు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీఓ ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి ఆదివాసీ యువకులు బాడిస శీను, శ్యామల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలోని ఏషియన్ థియేటర్లో సామాన్యులు సినిమా చూసే పరిస్థితి లేదు







భద్రాచలం జనవరి 20 ( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని ఏషియన్ థియేటర్లో భోగి పండుగ నుంచి సినిమా టికెట్లు కౌంటర్లో అమ్మడం లేదు.ఆన్లైన్లోనే బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలుపుతున్నారు. ఆన్లైన్లో వెతికితే టికెట్లు ఆన్లైన్ లో కూడా దొరకడం లేదు..భద్రాచలంలో చుట్టుపక్కల 50 కిలోమీటర్ల వరకు సినిమా హాలులు లేవు. చుట్టుపక్కల గ్రామాల వారంతా గిరిజనులే. వారికి ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకోవడం రాదు. దూర ప్రాంతాల నుంచి టికెట్ కొనుక్కొని సినిమా చూద్దామని వస్తున్న గిరిజనులకు సినిమా టికెట్లు దొరకడం లేదు..సినిమా టికెట్ల కోసం ఎదురుచూసి ఎదురుచూసి వెను తిరిగి వెళ్ళిపోతున్నారు. గిరిజన ప్రాంతంలో సినిమా హాల్ నడుపుతున్న యాజమాన్యాలు గిరిజనులకు కౌంటర్ ద్వారా టికెట్లు అమ్మకుండా ఆన్లైన్లో ఉంచుతున్నారు..ఆన్లైన్లో కూడా టికెట్లు దొరకడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..సినిమా రిలీజ్ రోజు టికెట్లను ఆన్లైన్లో తో పాటు కౌంటర్ లో కూడా తప్పకుండా విక్రయించాలని స్థానికులు కోరుతున్నారు..టికెట్లు నేరుగా కౌంటర్లలో అమ్మకపోవడంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మెట్లు ఫ్లాట్ ఫామ్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని టీడీపీ సెంటర్లో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ కాంస్య )విగ్రహానికి( అంబేద్కర్ బ్రౌన్ స్టాచ్) సింగరేణి సంస్థ(సింగరేణి ఆర్గనేషన్) ఆధ్వర్యంలో మెట్లు ఫ్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేశారు. మండల దళిత సంఘాల విజ్ఞప్తి మేరకు సింగరేణి మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సానుకూలంగా స్పందించి విగ్రహానికి నిచ్చెన ఫ్లాట్ ఫామ్, మెట్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని ఆమెని ఇచ్చారు.ఈ మేరకు జిఎం ఆదేశాలతో గత రెండు రోజులుగా సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఇంజనీరింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్లాట్ ఫామ్, ఐరన్ నిచ్చెన మెట్లు స్టాండ్ పనులు చురుగ్గా ప్రారంభమై సోమవారంతో ముగిశాయి. విగ్రహం ఏర్పాటు నుండి అంబేద్కర్ జయంతి, వర్దంతి నిర్వహణ సమయంలో విగ్రహానికి పూలమాలలు వేయడం ఇబ్బందికరంగా ఉండేది. గత మూడేళ్ల నిరక్షణకు ఏరియా జిఎం దుర్గం రామచందర్ స్పందించి వెంటనే హామీని పూర్తి చేయడం పట్ల అంబేద్కర్ వాదులు, దళిత బహుజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేసి జీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి...

- ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు..
- గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి..
- చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ...
- గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీలకు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ సేవలు కొరకు. భాగం చేయూత




బోనకల్, జనవరి 20. నిజం చెపుతాం: మండల పరిషత్ కార్యాలయం మరియు గ్రామపంచాయతీ విభాగము నందు నిధుల సమస్యతో, నిధులు రాక, ఇంటర్నెట్ సౌకర్యము లేక ఇబ్బంది పడుతున్న మండల కార్యాలయనికి, భాగం ఫౌండేషన్ అధ్యక్షులు భాగం రాకేష్ వారి ఫౌండేషన్ నుంచి రూ.11,000/- (పదకొండు వేల) ఒక సంవత్సరం పాటు ఇంటర్నెట్ సేవలు కొరకు నిధులు సమకూర్చి వితరణగా ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎంపీవో వి . వి ఎస్ శాస్త్రి లకు అందజేశారు. వారికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి సిబ్బంది ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పున్నం చందర్, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిర్ధావర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## పంచముఖ హనుమాన్ విగ్రహ శంకుస్థాపన ఆహ్వాన పత్రికను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి అందజేసి ఆహ్వానించిన శ్రీరామ భక్త బృందం



జనవరి 20 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామం నందు గల శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఫిబ్రవరి 1వ తారీకున శ్రీ పంచముఖ హనుమాన్18 అడుగుల విగ్రహ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావలసిందిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని వైరా క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన పాపకొల్లు గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీనివాసాచారి రొకటి రంగారావు,బాబు నవీన్ రాథోడ్ ధర్మరాజుల హరీష్ మరియు తదితరులు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు అమలకు శ్రీకారం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబడుతున్న ఈ క్రింద పేర్కొన్న సంక్షేమ పథకాలైన:1.రైతు భరోస2.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా3.కొత్త రేషన్ కార్డుల మంజూరి4. ఇందిరమ్మ ఇండ్లు ఇట్టి పథకములకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో మరియు ఇతర కార్యక్రమములలో ప్రజలు తమంతట తాముగా ఇచ్చిన ప్రజాపాలన యందు ఇచ్చినటువంటి సమాచారము మరియు విన్నపముల ఆధారంగా వచ్చిన దరఖాస్తుదారుల జాబితాల నుండి, అర్హత గల లబ్ధిదారుల జాబితా తయారు మరియు అభ్యంతరముల స్వీకరణ కొరకు నియోజకవర్గంలో గల అన్ని పంచయతిలయందు నిర్వహించు గ్రామ సభ ది.22.01.2025 న, బుధవారం నాడు, ఉ. 9:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో గ్రామ పంచాయితీల యందు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యములో నిర్వహించుటకు గాను ఎజండా జారీ చేయనైనది.కావున, ఇట్టి గ్రామ సభకు, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు, అందరూ గ్రామ సభలో పాల్గొని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిభందనలను అనుసరించి పారదర్శకతో కూడిన అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేయుటకు గ్రామసభకు సకాలములో హాజరగుటకు మీడియా మిత్రులను కోరడమైనది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహం ప్రహరీ గోడ మరియు మురుగునీటి సమస్యలు పరిష్కరించాలి

- ఐటీడీఏ పిఓ బి రాహుల్ కి వినతిపత్రం
- సామాజిక సేవకులు కర్నే బాబురావులి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతిగృహం ప్రహరీ గోడ మరియు మురుగునీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఐటీడీఏ పిఓ బి. రాహుల్ కి వినతిపత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.మణుగూరు గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం ప్రహరీ గోడ అసంపూర్తిగా నిలిచిపోయింది అదేవిధంగా మురుగునీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విపరీతమైన దోమలతో తీవ్ర అనారోగ్యాలకు కూడా గురవుతున్నారని ఆయన తెలిపారు. దయచేసి వెంటనే అధికారులు స్పందించి హాస్టల్ చుట్టూ అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రహరీ గోడ ను కూడా పూర్తి చేయాలని వసతి గృహంలో మురుగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

# ఐరా సీడ్స్ మిర్చి విత్తన రకాలతో అధిక దిగుబడులు

- ఐరా సీడ్స్ ఇండియా ప్రైవేట్ కంపెనీ ఆధ్వరంలో భారీ రైతు ప్రదర్శన క్షేత్రం
- రైతులకు అధిక దిగుబడులనిస్తున్న ఐరా సీడ్స్

జనవరి 20 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి మండల కేంద్రంలోని పాటి మీద గుంపు గ్రామంలో ఐరా సీడ్స్ వారి ఆధ్వర్యంలో భారీ రైతు ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సాయి కృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ గాంధీ చౌక్ ఖమ్మం ప్రొ:వెదుళ్ళ మురళి మాట్లాడుతూ రైతులకు నమ్మకమైన నాణ్యమైన విత్తనాలు కేరాఫ్ గా ఐరా సీడ్స్ వారి స్నైపర్ (ఏవి హెచ్చు పి 610 ) మిర్చి రకం అధిక దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు పాటిమీద గుంపు గ్రామానికి చెందిన భూక్య రమేష్ అనే రైతు రెండు ఎకరాల భూమిలో స్నైపర్ ఎఫ్1అనే కొత్త రకం వేశారు ఇది ఎకరానికి 40 క్వింటాల దిగుబడి వస్తుందని అన్నారు ఈ రైతు ప్రదర్శన క్షేత్రానికి ఏన్కూర్ కామేపల్లి తల్లాడ ఇల్లెందు తదితర మండలాల నుండి సుమారు 1000 మంది రైతులు భారీగా తరలివచ్చారు ఈ సందర్భంగా






ఐరా సీడ్స్ సెల్స్ మేనేజర్ ముత్తినేని నరసింహారావు మాట్లాడుతూ (ఏవిహెచ్ పి 610) మిర్చి రకం మంచి నాణ్యత కలిగి మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుందని ఈ రకం సాగు చేయడం వలన రైతుకు ఎటువంటి వాతావరణ పరిస్థితులలోనైనా వివిధ రకాల తెగుళ్ల నుండి తట్టుకొని రైతుకు అధిక దిగుబడిని ఇస్తుందని కావున రైతులందరూ ఈ రకం మిర్చి విత్తనాన్ని ఎన్నుకొని రైతులు ఆర్థికంగా ఎదగవచ్చుని రైతుల నమ్మకానికి చిరునామాగా ఐరా సీడ్స్ పనిచేస్తుందని అన్నారు వందలాదిగా తరలివచ్చిన రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా అన్నదాతలకు భోజన వసతి ఏర్పాటుచేశారు ఉత్తమ రైతులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సెల్స్ ఆఫీసర్ శంకర్ పుల్లారావు మరియు రైతులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మణుగూరు ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అధ్యక్షుడు పిండిగా వెంకట్,
- కార్యదర్శి మారుతి శ్రీనివాస్,
- కోశాధికారి షాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసిన మణుగూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగా వెంకట్ కార్యదర్శి మారుతి శ్రీనివాస్ కోశాధికారి షాబీర్ పాషా అనంతరం నూతనంగా ఎన్నుకోబడి బాధ్యతలు స్వీకరించిన వెంకట్, శ్రీనివాస్ ,షాబీర్ పాషా ని శాలువాతో సత్కరించి పూల గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో , మణుగూరు మండల





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు మణుగూరు మండల మహిళా అధ్యక్షులు సౌజన్య నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి యువజన నాయకులు, ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పత్రి కేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక...

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగా వెంకట్,
- కార్యదర్శి మారుతి శ్రీనివాస్,
- కోశాధికారి షాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: జనవరి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం 2025 సంవత్సరానికి గాను మణుగూరు నూతన ప్రెస్ క్లబ్ అద్యక్ష్య,కార్యదర్శులుగా పిండిగా వెంకట్, మార్తి శ్రీనివాస రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోశాధికారిగా సాబీర్ భాష,గౌరవాధ్యక్షులుగా ఈరెల్లి కిషోర్,దమల్ల వెంకన్న, చీఫ్ అడ్వైజర్ లుగా పూజారి చందు, మాచర్ల శ్రీనివాస్, వంగూరు నాగేశ్వరరావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ లుగా బిల్లా సీతారామయ్య, మల్లిడి భాస్కర్, ఉపాధ్యక్షులుగా దాసరి వెంకట్, నాదెళ్ల సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా స్టాలిన్, మిట్టపల్లి శ్యామ్, కనుకు రమేష్, స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నక్క సురేష్, కంపాటి ప్రసాద్, కలవల వెంకట్, కల్చరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు.మణుగూరు ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేతలు అనేక కార్యక్రమాలు చేపడతారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అద్యక్ష్య,కార్యదర్శులు మాట్లాడుతూ మీరు ఏ నమ్మకంతో ఐతే మమ్మలను ఎన్నుకున్నారో ఆ నమ్మకాన్ని నిలబెతామని, మణుగూరు ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తీసుకువచ్చేవిధంగా పనిచేస్తామని తెలిపారు.క్లబ్ బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.మీకు వృత్తిలో ఏ సమస్యలు ఉన్నా,మీరు రాసే వార్తలపై ఏమన్నా ఒత్తిడులు ఉన్నా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అలాగే ప్రెస్ క్లబ్ విషయంలో ఏకాభిప్రాయంతో కాకుండా అందరం కలిసి సమిష్టిగా నిర్ణయమా తీసుకుందామని అన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు వెంకట్, శ్యామ్,(సాక్షి) రాబిన్(ప్రజా ప్రతిభ),ప్రేమ్(ఉదయం),జబ్బార్ (జె న్యూస్),రామారావు (క్విక్ టుడే),ప్రసాద్(నిఘా), స్టాలిన్ (మనం) సత్యనారాయణ (నిజం చెపుతాం),వాసు(మీడియా టుడే), బాబి(అక్షర విధానం)గిరి (తెలంగాణ కెరటం),రఘు(ఉదయ భారతం)శ్రీనివాస్(సాక్షి శ్రీ),సతీష్(నేడు),ప్రసాద్(ప్రజాతంత్ర)శ్రీనివాస్(వెలుగు నిఘా),స్టాలిన్(మనం) ,వాసు(మీడియా టుడే),నాగార్జున(జనం సాక్షి ),అనిల్(జ్యోతి),భూమయ్య(ఎన్ 45 న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

